మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 20.04.2026 | సంపుటి : 01 | సంచిక : 104 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONNDAY | 20.04.2026 | Volume : 01 | Issue : 104 | Pages : 12 | Cost : 2/- |







## తుది ఒప్పందానికి బహుదూరం

**- అమెరికాతో చర్చలపై ఇరాన్**

**టెహ్రాన్, ఏప్రిల్ 19:** అమెరికా, ఇరాన్ చర్చల్లో కొంత పురోగతి సాధించాయని, అయితే ఒక ఒప్పందానికి రావడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్, ప్రధాన సంధానకర్త మొమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ శనివారం ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్న మిగతా2లో...

## ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

● గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్‌రెడ్డి ● లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ సందర్భంగా విజ్ఞప్తి



**హైదరాబాద్,ఏప్రిల్ 19:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మంత్రి అజహరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్ పేర్లను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం అసెంబ్లీ, మండలి.. ఏ సభలోనూ అజహరుద్దీన్ సభ్యుడిగా లేరు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వెంటనే ఆమోదించాలని సీఎం... గవర్నర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆయన మంత్రి పదవిని చేపట్టి ఈ నెలాఖరుకు ఆర్నెల్లు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లోపే ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నుకోబడాలి లేదంటే నియమించబడాలి. కానీ అజహరుద్దీన్ విషయంలో ఈ రెండూ జరగలేదు. అందువల్లే సీఎం అత్యవసరంగా గవర్నర్‌తో భేటీ అయినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...



## వైఫల్యం మీదే.. దిగిపోండి

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు.

మిగతా2లో...

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు...

**18 మంది మృతి, ఆరుగురికి గాయాలు**




## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్



**అమరావతి, ఏప్రిల్ 19:** తాను క్రమంగా కోలుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. సర్జరీ విజయవంతమైందని, తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతోపాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ.. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై మిగతా2లో...

## ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

మహిళలను వంచించిన కాంగ్రెస్ కూటమి

ఈ నెల 17 మహిళల చరిత్రలో చీకటి రోజు బిల్లు వీగిపోతే ఇండి కూటమి సంబురాలు

కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మండిపాటు






## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

**- వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ**

హైదరాబాద్, ఏప్రిల్ 19: హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ , పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది.సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన మిగతా2లో...

## రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** సిఎం రేవంత్ రెడ్డి పోవాలి.. 4 కోట్ల తెలంగాణ ప్రజలు మాజీ సిఎం కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. రేవంత్ మొనగాడు కాదు..మోసగాడని ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..క్వింటాలు మీద 7 క్వింటాళ్ల తరుగు పెట్టి గోసపెడుతున్నారని రైతులు అంటున్నారని, వడ్లు కొనడం లేదని..5 కిలోల తరుగు పెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో ముడుపులు కట్టడం..కుర్చీ కాపాడుకోవడం రేవంత్ రెడ్డి చేసేదని, రేవంత్ మాటలకు

మిగతా2లో...

## ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారు

కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారు

బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎంఎల్ఏ రాథోడ్ బాపూరావు




## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 19:** భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జలధార-హారతి కార్యక్రమంపై చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ జరిపారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను సిఎంకు అధికారులు వివరించారు. 'జలధార' కు అన్నమయ్య కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించారు. జలధార కింద అన్ని ఆలయాల

మిగతా2లో...

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** యావత్ తెలంగాణ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్‌ను వీడి కారెక్కుతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించే ఘట్టానికి సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు(సోమవారం) సాయంత్రం 4:45 గంటలకు ఎర్రవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో కేసీఆర్ జగిత్యాలకు బయలుదేరుతారు.జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగి, అక్కడి నుండి నేరుగా కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో గులాబీ బాస్ కీలక భేటీ నిర్వహిస్తారు. పార్టీ కార్యాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు మిగతా2లో...

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

కె.రామకృష్ణారావు కూడా ఇదే విషయాన్ని గవర్నర్ వద్ద ప్రస్తావించారు. ఒకవేళ సీఎం చేసిన విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చితే ఈనెల 30 తర్వాత అజహరుద్దీన్ తన మంత్రి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. శు క్లాతో భేటీ సందర్భంగా విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించినట్టు సీఎంవో పేర్కొంది. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లోక్ భవన్ ఆధ్వర్యంలో జూన్ 12న ఎల్బీస్టేడియంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనే విధంగా విద్యార్థుల నుంచి ప్రమాణపత్రం తీసుకోవాలని గవర్నర్ కోరారు. ఆయన చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

**హైదరాబాద్,ఏప్రిల్ 19:** ఈ నెల 17వ తేదీ దేశ మహిళల చరిత్రలో ఒక చీకటి రోజుగా, బ్లాక్ డేగా మిగిలిపోతుందని, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా అలయన్స్ దేశంలోని మహిళలతో పాటు మొత్తం దక్షిణ భారత దేశాన్ని మోసం చేసిందని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మండిపడ్డారు. మహిళలు చిరకాలంగా కోరుకుంటున్న 33 శాతం రిజర్వేషన్ బిల్లుతో పాటు, దక్షిణ దేశ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తీసుకునివచ్చిందని ఆమె ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గుర్తు చేశారు. జనాభా నియంత్రణ పాటిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు భవిష్యత్తులో జనగణన తర్వాత అన్యాయం జరగకుండా రక్షణ కల్పించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. అయితే లోక్‌సభలో ఈ బిల్లులు విఫలమైనప్పుడు కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ పార్టీల నాయకులు దేశ ప్రయోజనాలను మరిచి, ఆ వైఫల్యాన్ని పండుగలా జరుపుకున్నారని వారి నవ్వులు, హగ్‌లు దేశాన్ని ఉత్తర-దక్షిణిగా విభజించే కుట్రకు నిదర్శనమని కేంద్ర మంత్రి శోభ మండిపడ్డారు.దక్షిణ భారతానికి న్యాయం చేసే ఉద్దేశంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతామని, కేవలం ఒక గంట సమయం ఇస్తే కొత్త బిల్లును తీసుకుని వస్తామని ప్రతిపాదించినప్పటికీ, కాంగ్రెస్, ఇండీ అలయన్స్ పార్టీలు దాన్ని తిరస్కరించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తమ రాజకీయ లాభాల కోసం, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలను మరింత పెంచేలా వారు వ్యవహరించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పదేళ్లుగా మహిళా సాధికారతకు పెద్ద పీట వేశామని విద్య, స్కాలర్‌షిప్‌లు, బీమా పథకాలతో పాటు ముద్ర లోన్లలో 60 శాతం, ఎంఎస్‌ఎంఇ సబ్సిడీల్లో 53 శాతం మహిళలకే అందించామని పేర్కొన్నారు. ప్రధానిగా ఎబి వాజపేయి ఉన్నప్పుడు స్వయం సహాయక సంఘాల ఆలోచనను విస్తరించి, ఇప్పుడు 3 కోట్లకు పైగా మహిళలను 'లఖ్ పతి దీదీలు'గా తీర్చిదిద్దిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, మహిళ చేతిలో డబ్బు ఉంటే కుటుంబానికి, దేశానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. నేటి మహిళలు రక్షణ రంగంలో ఫైటర్ జెట్‌లు నడుపుతూ దేశానికి సేవ చేస్తున్నారని, అయినప్పటికీ రాజకీయాల్లో వారికి సరైన అవకాశాలు రాకుండా కాంగ్రెస్ వంటి పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో ముద్ర లోన్లలో 63-64 శాతం మహిళలకే దక్కాయని, ఎంఎస్‌ఎంఈ సబ్సిడీలు 53 శాతానికి పైగా మహిళలు పొందారని స్పష్టం చేశారు. కర్నాటక కోస్టల్ ప్రాంతంలోని మత్స్యకార మహిళల జీవనశైలిని ఉదాహరణగా చూపుతూ, మహిళల చేతిలో ఆర్థిక శక్తి ఉంటే నిర్ణయాధికారం ఎలా మారుతుందో ఆమె వివరించారు. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్‌లో మహిళలకు అవకాశం అంటే అది కేవలం ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి పరిమితమని విమర్శించారు. దేశంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళలలో సీట్లు పెంచే ప్రతిపాదనను అడ్డుకోవడం ద్వారా ఇండియా కూటమి దక్షిణ భారతాన్ని మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుండి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి పెరుగుతాయని, ఈ ప్రయోజనాన్ని ఇండీ కూటమి అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకత్వం గురించి మాట్లాడుతూ, ఆ పార్టీలో కేవలం 'ఖాన్దాన్' (వారసత్వ) రాజకీయాలే నడుస్తాయని, జార్కిహోళి కుమార్తెకు టికెట్ ఇవ్వడాన్ని ఆమె ఉదహరించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో తనను తాను 'జాదూగర్' (మాంత్రికుడు) అని సంబోధించుకుంటూ అపరిపక్వంగా ప్రవర్తించారని ఆమె విమర్శించారు.సిఎంపై నిప్పులు చెరిగిన శోభ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజలకు చేసిన అన్యాయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ల పెంపు, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. చివరగా తెలంగాణ ముఖ్యమంత్రి కేవలం హైకమాండ్‌ను సంతోషపెట్టడానికే ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, హామీల అమలులో విఫలమై రాష్ట్ర ప్రజలను 'పిక్ పాకెట్' చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపీ డికె అరుణ పాల్గొన్నారు.

# ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని చెప్పారు. బోథ్ మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు.కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్‌కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని..

ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు. రాథోడ్ బాపూరావు ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేశారని చెప్పారు. ఆయన తెలంగాణ జాగృతి నుంచే బిఆర్ఎస్‌లో చేరి రెండు సార్లు ఎంఎల్ఎ అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారని అన్నారు.ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాన్‌స్టిట్యూషన్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జెఎసి జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్‌పి మాజీ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జెఎసి నాయకులు ఆదివారం జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

(మొదటి పేజీ తరువాయి)

వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.

# రేవంత్ మాటలకు ఎక్కువ..
# చేతలకు తక్కువ : హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ..చేతలకు తక్కువని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్ బిసిలో మృతదేహాలను బయటకు తీయని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, రైతుబంధు రూ.15 వేలు, బోనస్ ఇస్తామన్నారని ఇచ్చారా? అని ప్రశ్నించారు.రైతు డిక్లరేషన్‌పై రాహుల్ గాంధీ పెదవి మూసుకున్నారని, రుణమాఫీపై మొదటి సంతకం అన్నారని.. దేవుళ్లపై భద్రాద్రి రాములు, యాదాద్రి లక్ష్మినర్సింహ స్వామి, మెదక్ చర్చిలపై ఒట్టు పెట్టారని మండిపడ్డారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని, బ్యాంకుల అకౌంట్లు విలీనం కాకుండా రైతులకు రుణమాఫీలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మి డబ్బులు కట్టి మోసపోయారని, అసెంబ్లీలో రుణమాఫీపై నిలదీస్తే అయిందని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ వచ్చాక 4 రైతుబంధు వచ్చాయని..ఒక్క రైతుబంధే వేశారని.. రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గత యాసంగికి ఇవ్వలేదని హరీష్ రావు దుయ్యబట్టారు.

# కేసుల భయంతో బానిసలా బతుకాలా..?..

## - సోదరుడు జగన్‌పై వైఎస్ షర్మిల విమర్శలు



**అమరావతి, ఏప్రిల్ 19:** దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమ పొత్తు తేటతెల్లమైందని ఆయన సోదరి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విపక్షం ముసుగులో ఉన్న వైఎస్సార్సీపీ సైతం ఆర్ఎస్ఎస్ పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని అన్నారు. బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి..? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించడంపై ఆమె స్పందించారు. టీడీపీ, జనసేనలను మించి మోదీని ఇంతలా మోయాలా..? మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా..? అని ప్రశ్నించారు.అక్రమ డీ లిమిటేషన్ బిల్లుపై ఎన్‌డీఏ పక్షాన నిలబడ్డందుకు జగన్ సిగ్గుపడాలని షర్మిల అన్నారు.

# జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పుష్కరిణిల్లో నీరు నింపాలని, అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులుపర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణలో అన్నయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలని, జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములు చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.

# నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..

(మొదటి పేజీ తరువాయి)

భారీ ర్యాలీగా కేసీఆర్ సభా ప్రాంగణానికి వెళ్తారు. అనంతరం జీవన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తారు.

# తుది ఒప్పందానికి బహుదూరం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పదేపదే విశ్వాస ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ శనివారం హెర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ముందు హెర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించడానికి నౌకలు రుసుము చెల్లించాలని ఇరాన్ ఒత్తిడి చేసింది. రుసుము చెల్లించే నౌకలకు చెల్లించని వాటి కంటే ప్రాధాన్యత ఉంటుందని ఒక సీనియర్ ఇరాన్ అధికారి సీఎన్ఎన్‌కి తెలిపారు.ఈ చర్య అమెరికాతో చర్చలను క్లిష్టతరం చేసినప్పటికీ హెర్ముజ్ జలసంధిలోని పరిస్థితిని ఘాలిబాఫ్ ఇరాన్‌కు ఒక వ్యూహాత్మక విజయంగా అభివర్ణించారు. శత్రువును మేము నాశనం చేయలేదు. వారి వద్ద ఇప్పటికీ డబ్బు, ఆయుధాలు ఉన్నాయి. కాని వ్యూహాత్మకంగా మా చేతిలో వారు ఓటమి పాలయ్యారు అని ఘాలిబాఫ్ వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదని, అందువల్ల ఏదైనా పురోగతి సాధించడానికి ఇంకా చాలా సమయం పడుతుందని ఆయన సూచించారు. చర్చల్లో చాలా అంతరాలు ఉన్నాయని, తుది షరతులపై చర్చించే దశకు ఇరు పక్షాలు ఇంకా చేరుకోలేదని ఆయన చెప్పారు.**మా అణు హక్కులను కాదనడానికి ట్రంప్ ఎవరు?** ఇరాన్ అణు హక్కులను నిరాకరించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అదివారం స్పష్టం చేశారు. సమీపిస్తున్న కాల్పుల విరమణ గడువుకు ముందు అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేం అణు హక్కులను వినియోగించుకోకూడదని ట్రంప్ ఆదేశిస్తున్నారు. అది ఏ నేరానికి అనేది చెప్పడం లేదు. ఒక దేశం హక్కులను హరించడానికి ఆయన ఎవరు? అని జెష్కియన్ అన్నట్లు ఐఎస్ఎన్ఏ వార్తా సంస్థ పేర్కొంది.

# వైఫల్యం మీదే.. దిగిపోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు.తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

**విరుధునగర్, ఏప్రిల్ 19:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది.సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారని చిరంజీవి చెప్పారు. వైద్యుల సూచన మేరకు సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చునని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 'మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు' అని చెప్పారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను' అని బదులిచ్చారు.మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దామని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనికి పవన్ స్పందిస్తూ.. నా ఆరోగ్యం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ.. నేను క్రమంగా కోలుకుంటున్నా అని పేర్కొంటున్నారు. మీ ఆదరణకు కృతజ్ఞుడను అని బదులిచ్చారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలని తమ సందేశాల్లో పేర్కొన్నారు.

# యునైటెడ్ టిమ్ వాల్, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 19:** పెద్దపల్లి జిల్లాలో యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ (యునైటెడ్ టీమ్ ) ఆధ్వర్యంలో వాల్, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీ ఎన్ జి వో అధ్యక్షులు, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు. అలాగే టి ఎన్ జి వో పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షులు ఏ. సందీప్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న మైనారిటీ ఉద్యోగులు తమ సమస్యలను యునైటెడ్ టీమ్ దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారుల వద్ద ప్రాతినిధ్యం వహించి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



యునైటెడ్ టీమ్ నాయకులు మొహమ్మద్ ముస్తఫా (జిల్లా అధ్యక్షులు), ఎం.డి. అజీమ్ ఖాన్ (కోశాధికారి), సయ్యద్ లతీఫ్ అహ్మద్ (గౌరవ అధ్యక్షులు), అర్జున్ సింగ్ భట్టి (ఉపాధ్యక్షులు), ఎం.డి. సమీఉల్లా ఖాన్, ఎం.డి. వైజుద్దీన్, అబ్దుల్ రజాక్, ఫర్హా



నాజ్ (సంయుక్త కార్యదర్శులు), ఎం.డి. అయ్యూబ్ ఖాన్, ఫహీంఉద్దీన్ (ఆర్గనైజింగ్ కార్యదర్శులు), మొహమ్మద్ ఖదీర్ (ప్రెస్ & పబ్లిసిటీ కార్యదర్శి), రజీ అహ్మద్, జహీర్ పాషా, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని ఏప్రియల్ 21న శంకరజయంతి

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 19 (ప్రజావాణి)** ఏప్రియల్ 21వ తేదీ వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడుతుంది. ఈ జయంతి ఉత్సవం లో భాగంగా ఫాలధార –పంచధారల వద్ద గల శంకరమందిరంలో ఉదయం గం.9.00లకు ప్రత్యేక పూజలు జరిపించ బడతాయి. ఈ విశేష పూజలలో చంద్రమౌళీశ్వం స్వామికి, శారదాదేవికి, శంకరుల వారికి జలాభిషేకం, బిల్వపత్రపూజ, నీరాజన మంత్రపుష్పములు, అర్చనలు జరుగనున్నాయి. కాగా ఆదిశంకరుల వారికి, శ్రీశైల క్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని ఫాలధార ––పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరుల వారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది.



# మహిళా బిల్లుకు మద్దతుగా కాంగ్రెస్, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 19:** పార్లమెంట్‌లో నారీ శక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని ఆరోపిస్తూ, దీనికి నిరసనగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ పేంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వెల్పుల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం భారత ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంటే, కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి కుట్రపూరితంగా ఈ బిల్లును అడ్డుకుని మహిళా వ్యతిరేక వైఖరిని బయటపెట్టాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ డిలిమిటేషన్‌ను సాకుగా చూపుతూ మహిళలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించే ఈ బిల్లును నిలిపివేయాలని ప్రయత్నించడం మహిళా హక్కులకు



అవమానకరమని అన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, మహంత కృష్ణ, ఒల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, వెన్నంపల్లి శ్రీనివాస్,



ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, శివయ్య, గాదసి సతీష్, పోగుల రాజు, పూదరి హరీష్, అలాగే రాజేష్, కుక్క అంజి, ఆనందరావు, బొడ్డుపల్లి సంపత్, అంజి, వేణు, ఆవుల శ్రీనివాస్, రమ, శిరిషా, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ సాధించిన నరహరి అజ్మీర



**రామగిరి మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 19 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గల మంథని జేఎన్టీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న నరహరి అజ్మీర పీహెచ్డీ పట్టా పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం నుండి నరహరి అజ్మీరకు పీహెచ్.డి లభించింది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుండి నరహరి అజ్మీర పీహెచ్.డి పట్టా పొందారు. డా. పి.కామాక్షి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన పూర్తి చేశారు. డీప్ లెర్నింగ్ విధానాలను ఉపయోగించి ప్రొడక్ట్ రివ్యూల ఆధారంగా భావ విశ్లేషణ సెంటిమెంట్ అనాలసిస్ అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధన కృత్రిమ మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ సహజ భాషా ప్రక్రియ న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించినది. నర్సంపేట మండలం, కమ్మపల్లి గ్రామంలోని చెక్రం తండాకు చెందిన నరహరి అజ్మీర, సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు అజ్మీర నర్సయ్య, చిలకమ్మ ఉన్నారు. ప్రస్తుతం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మంథనిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తన గైడ్ డా. పి.కామాక్షికి, విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, ప్రిన్సిపల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన తల్లిదండ్రులు అజ్మీరా నర్సయ్య, చిలకమ్మ, భార్య కల్పనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సహచరులు, మిత్రులు ఆయనను అభినందించారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- **భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 19):** జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం రోజు వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు, మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడు తుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను




రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడు తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా, ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# వైనాల రాజయ్యకి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు.

**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 19** రామగిరి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు వైనాల రాజయ్య పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పెద్దనాన్న ఐకెపి సీసీ వైనాల బాపు తండ్రి వైనాల రాజయ్య ఆదివారం ఉదయం అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. వారి స్వగ్రామం అయినా కమాన్ పూర్ మండలం జూలపల్లికి వెళ్ళిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి , మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిద్ధం మురళీకృష్ణ, గుగులోత్ ప్రవీణ్, ఆరెల్లి శ్రీనివాస్, లు వైనాల రాజును, వైనాల బాపును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.



# రవీంద్ర భారతి హైదరాబాద్ లో 20వ తారీకు న జరిగే దరువు జాతర ను విజయవంతం చేయాలి

- **డప్పు కళాకారుడు అమరవరపు సతీష్**



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 19:** ఈ నెల 20తారికు నా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగబోయే దరువు జాతర ను విజయవంతం చేయాలనీ సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ అన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి మొదలు కొని నాటి నుండి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన ఘనత డా,, దరువు ఎల్లన్న, దరువు అంజన్న ఆధ్వర్యంలో దరువు వేదికను స్థాపించి నేటికీ 25సంవత్సరాలు సందర్భంగా వీరులారా వందనం విద్యార్థి అమరులారా వందనం వీడియో పాటను కూడా విడుదల చేయడం జరుగుతుంది కావున ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ దరువు ఎల్లన్న, దరువు అంజన్న కు అందరు మద్దతు నిలవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు, శోభన్, సాయి, నాగమణి, కల్పనా, రాణి, స్వరూప, అనురాధ, సుజాత, భువన, అపర్ణ, గంగ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా నివాళులు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 19:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా కూనారం ఎక్స్ రోడ్‌లోని ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, గీట్ల కుటుంబ సభ్యులు, అభిమానులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, గీట్ల ముకుంద రెడ్డి పెద్దపల్లి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడని, పెద్దపల్లి అభివృద్ధి ప్రదాతగా గుర్తింపు పొందిన విశిష్ట వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలు ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మల్లారెడ్డి, గొట్టేముక్కల




సురేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తుల మనోహర్ రావు, రాకేష్ సంజీవరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల పరిరక్షణకై నిరసన

- **గరిడేపల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్క డపువెంకటేశ్వర్లు గౌడ్**

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 19:** గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు దేశ మహిళల గౌరవం హక్కుల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో బిజెపి గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్క డపు వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్సభ లో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా కూటమి వ్యతిరేకత ఓటు వేసిన నేపథ్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు గౌడ్ పగిడి రాధాకృష్ణ రావుల ఆంజనేయులు బుడిగ వెంకన్న కుక్క డపు లక్ష్మయ్య నర్సింగ్ వినయ్ కుమార్ మండ వ సత్యం మోదాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# రామగుండం సింగరేణి ఓసీపీ టూ లో ఉద్రిక్తత

- **ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరసన**
- **ఓబీ పనులు నిలిపిన రచ్చపల్లి గ్రామ ప్రజలు**

**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 19** రామగుండం సింగరేణి ఓసీపీ టూ పరిధిలోని సి5 కంపెనీ వద్ద రచ్చపల్లి గ్రామ ప్రజలు ఆందోళనకు దిగారు. తమ గ్రామానికి చెందిన యువతకు ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్‌తో కంపెనీ పనులను నిలిపివేశారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు గుమికూడి, కంపెనీ ప్రధాన గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్థులు నిరుద్యోగులు మాట్లాడుతూ.. సింగరేణి విస్తరణ కారణంగా తమ భూములు కోల్పోయామని, అయితే ఇప్పటివరకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వకుండా బయటి వారిని నియమిస్తున్నారని ఆరోపించారు. వెంటనే రచ్చపల్లి గ్రామానికి చెందిన అర్హులైన యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో కొంతసేపు కంపెనీ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామ పెద్దలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు మాత్రం తమ డిమాండ్లు నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘటనతో ప్రాంతంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.







# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

- రామగిరి మండల మాజీ కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు పిలుపు.



**రామగిరి మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 19:**పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం కాటారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభను భారీగా విజయ వంతం చేయాలని రామగిరి మండల మాజీ కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సభ రాష్ట్ర అభివృద్ధి దిశగా కీలక మలుపు అవుతుందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేయడానికి ఈ సభ వేదికగా మారు తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి మండలం లోని ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలు,కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అలాగే,పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభ ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని,ఈ సభ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని మహేశ్వర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం ద్వారా రామగిరి మండలానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

## హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మైలారం ఉపసర్పంచ్ మసికె కుమార్



**ప్రజావాణి శాయంపేట :**నేడు హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో,ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి మామిడి కవిత ఆధ్వర్యంలో,హన్మకొండ జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశాని కి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బొట్ల కార్తీక్ హాజరై,ఉప సర్పంచ్‌ల ఐక్యత మరియు హక్కుల కోసం పోరాడాల్సిన అంశాల గురించి వివరించారు.అనంతరం, జిల్లా ఇంచార్జ్ శ్రీమతి మామిడి కవిత హన్మకొండ జిల్లా కమిటీని అధికారికంగా ప్రకటించారు.హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులుగా మసికే కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మసికే కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ,ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లాకు చెందిన ఉప సర్పంచ్‌లు భారీగా పాల్గొని,ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాటం

- రంగాపురంలో జరిగిన సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న షేక్ యాకుబ్.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 19:**గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ. పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాటం ఆడుతుందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని మహిళా బిల్లు ప్రవేశ పెట్టడం అప్రజాస్వామ్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12000 వేలు ఇస్తానని హామీ ఇచ్చి, రెండున్నర సంవత్సరాలైనా ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. సంవత్సరానికి ఐదు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పి,, నిరుద్యోగ భృతి ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి. హామీలను తుంగలో తొక్కారన్నారు.మొన్న ముఖ్యమంత్రి కేరళ ప్రభుత్వాన్ని విమర్శించటం హేయమైనా చర్య అని అన్నారు. కేరళ రాష్ట్రంలో లీటర్ డీజిల్ పై కేరళ రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ప్రభుత్వ భరిస్తుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో ఒకటి ఆలోచించాలి. ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓటమి చవి చూడవలసి వస్తుందని, యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిల్లా అర్జున్, నవీన్, మీసాల వెంకటి, వానరాశి అనిల్,రమణ తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బందికి ఘనంగా సన్మానం

- ప్రజల ప్రాణాలు ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫైర్ సిబ్బంది




**జమ్మికుంట ఏప్రిల్ 19( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ప్రాణాలు ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫైర్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తంగా స్పందిస్తూ సేవలు అందిస్తున్న వారి సేవలను కొనియాడుతూ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైర్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పనిచేస్తున్నారని వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఫైర్ సిబ్బందికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారుఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు కండెం వేణు కార్యదర్శి చిదురాల వెంకటేశ్వర్లు కోశాధికారి గుండా అన్వేష్ కండెం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఐలోని మల్లన్న దేవాలయంలో భారీగా మల్లన్న పెద్దపట్నం కు హాజరై ప్రత్యేక పూజల పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- మల్లన్న దేవాలయం సమీపంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ మల్లన్న
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు

**జమ్మికుంట ఏప్రిల్ 19 ( ప్రజావాణి):**హుజురాబాద్ మండలం సిర్సపల్లి లో మల్లన్న దేవాలయం సమీపంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ మల్లన్న పట్నాలు పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిహుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలనిప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఐలోని మల్లన్న దేవాలయం సమీపంలో భారీగా మల్లన్న పట్నాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అసలు అంగీకరించలేము. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దుర్వాసన, కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు పంట భూములు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందిపశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందిఅనిఅన్నారుఅదేవిధంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పర్యావరణం దేవాలయ పవిత్రత అన్నీ ముఖ్యమైనవి. ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అవసరమైతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాంఅని హెచ్చరించారుఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, రైతులు,









యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి సీసీ కెమెరాలు బహుకరణ

- 20వేల రూపాయల విలువగల 5 సీసీ కెమెరాలు బహుకరణ చేసి తనే స్వయంగా ఫిటింగ్ చేసి
- మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి కి అందజేసినారు

**జమ్మికుంట ఏప్రిల్ 19 ( ప్రజావాణి):** కరీంనగర్ జిల్లావీణవంక మండలంలోనిమల్లారెడ్డిపల్లిగ్రామంలోనిర్మించినశ్రీసీతారామాంజనేయదేవాలయానికి 20వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలు దేశాయి పల్లి గ్రామవాస్తవ్యులు కీర్తిశేషులు మంద మధుసూదన్ రెడ్డి వీణవంక మండల మొదటి (మాజీ) ఎంపీపీ జ్ఞాపకార్థంవారి కుమారుడు మంద రాంరెడ్డి 20వేల రూపాయల విలువగల 5 సీసీ కెమెరాలు బహుకరణ చేసి తనే స్వయంగా ఫిటింగ్ చేసి మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి కి అందజేసినారు. ఈ సందర్భంగా మేకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ మంద మధుసూదన్ రెడ్డి వీణవంక మండల మొదటి ఎంపీపీగా




తన సేవలు మండలం ప్రజలకు అందించినారనివారి రాజకీయ జీవితాన్ని మొత్తం ప్రజలకే అంకితం చేసినారని తన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు బహుకరణ చేసిన వారి కుమారుడు మంద రాంరెడ్డిని అభినందించారుఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల



ఎల్లారెడ్డి,సీసీ కెమెరాలదాతమందరాంరెడ్డి,మాజీ ఉపసర్పంచ్. ముద్దసాని బిక్షపతి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మేకల తిరుపతిరెడ్డి,దూలం కిరణ్,కర్రె స్వామికర్రెకిష్టయ్య,ముద్దసాని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో ఈనెల 25న హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

- సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకుంటే మనందరం సుఖ సంతోషంతో ప్రశాంతంగా ఉంటాం
- హిందూ సమ్మేళనం కరపత్రం వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన
- మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట ట ఏప్రిల్ 19 ( ప్రజావాణి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (100) సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మన జమ్మికుంట పట్టణంలో హిందూ సమ్మేళనాన్ని ఈనెల 25 శనివారం రోజు సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి (బొమ్మల గుడి) దేవస్థాన పరిధిలో నిర్వహించుటకు నిర్ణయం చేయడం జరిగింది అట్టి కార్యక్రమం కరపత్రం పోస్టర్ విడుదల కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ధార్మికంగా ఎంతో ముందుందని ప్రజల్లో చైతన్యవంతం తేవాలంటే ఇలాంటి సమ్మేళనాల అవసరమని అప్పుడే సమాజం నీ మేలుకొలుపుని



వాళ్ళం అవుతామనివారన్నారుఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు ఉత్సవ సమితి సభ్యులు పాకాల రవీందర్ రెడ్డి రావికంటి నీలకంఠం గందె రఘు ఆకుల రాజయ్య యముసాని సురేష్ ఉమ్మడి చూరాచారి కెవిడే కుమార్ స్వామి భీమరి వెంకటేశ్వర్లు, బచ్చు భాస్కర్ జడల భాస్కరరావు భూపతి రాజన్న సోమారావు తేల రాజమౌళిడింగరి రవికుమార్ ఆకుల రాజేందర్ యముసాని సమ్మయ్య టంగుటూరు రాజకుమార్ పొనగంటి రవికుమార్ఆవుల తిరుపతి గట్టు సాయిరాం సిరియాల విజయ్ మంచాల రాంబాబు కంభంపాటి సతీష్ అయితే చంద్రమౌళి





ఆరెల్లి శ్రీనివాస్ ఉప్పుల శ్యామ్ దాసరి రవీందర్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజన గురుకులం సిఓఈ లో ప్రవేశం కొరకు ప్రతిభ పరీక్ష విజయవంతం

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన గురుకులం ఆర్సిఓ

**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 19):** తెలంగాణ గిరిజన గురుకుల సిఓఈ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రతిభ ప్రవేశ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని గురుకులం ఆర్సిఓ పరీక్షల పరిశీలన అబ్జర్వర్ అరుణకుమారి అన్నారు. ఆదివారం రోజు భద్రాచలంలోని సిఓఈ కళాశాలలో జరుగుతున్న ప్రవేశ పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో మొత్తం ఐదు సెంటర్లలో ప్రతిభా ప్రవేశ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో ప్రతిభ పాఠశాల ఖమ్మం, తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాల దమ్మపేట, తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాల సుదిమల్ల, తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాల భద్రాచలం, తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల భద్రాచలం నందు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఐదు పరీక్షా కేంద్రాల నందు 1692 మంది



విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు వచ్చి చేసుకోవడం జరిగిందని, దానిలో 1468 మంది హాజరైనారని, 254 మంది



గైరాజరైనారని, మొత్తం ఎంపీసీ బాలురు 773 గాను 672 మంది, అదేవిధంగా బాలికలు 406 గాను 363 మంది, బైపిసికి సంబంధించి బాలురు 332 కు గాను 276 మంది, బాలికలు 587 గాను 520 మంది మొత్తం 88.59 శాతం హాజరైనారని అన్నారు. ఈ పరీక్షలు అన్ని సెంటర్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని అన్నారు.

# రాజ్యాంగ సవరణ మూసుకులో మహిళా రిజర్వేషన్ బిల్...

- యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ మీడియా సమావేశం.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్ (131వ రాజ్యాంగ సవరణ) ముసుగులో దేశ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీయాలని చూసిన మోడీ , అమిత్ షా కుట్రలను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ , ఖర్గే నాయకత్వంలో పటాపంచలు చేసిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒకవేళ పార్లమెంట్లో బిల్లు నెగ్గితే బిజెపి తమ ఘనతగా , ఓడిపోతే ప్రతిపక్షాలను టార్గెట్ చేద్దామని కుట్ర పన్నింది. గతంలో ఇలాగే 2020లో రైతులపై నల్ల చట్టాలు తెద్దామని ప్రజలను వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో బిజెపి బొక్క బోర్ల పడింది. తెలంగాణ రాష్ట్రం తరఫున , దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్య వాదాలు తెలియజేస్తున్నాం.
2024లో రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తేద్దామని , బలహీన వర్గాలని దెబ్బతీయాలని కుట్ర పన్నింది. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఉన్నంత వరకు బిజెపి ఆటలు సాగవు. మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రా లకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే , రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డు కోవడం గొప్ప విషయం. ఇప్పుడున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీ మద్ద తిస్తుంది. బిజెపి పార్టీ ప్రవేశ పెట్టిన మూడు బిల్లులో మహిళా అంశం లేదు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారం లోకి రావడం కోసం ప్రయత్నం చేస్తున్న భారతీయ జనతా పార్టీ..మహిళా లోకానికి భారతీయ జనతా పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. రాజకీయ అవసరాల కోసం రాజకీయ ఎత్తుగడల కోసం మహిళలని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి మనుగడ ఉండదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేట తెల్లమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి. బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది. దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోంది. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి , చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా 'ఇండియా' కూటమి పోరాటం కొనసాగుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు.
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ.. క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి...
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క (అనసూయ)



**హైదరాబాద్/మన ప్రజావాణి (ఏప్రిల్ 19):** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని, ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి, బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.
సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఎవరు కూడా ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం..

- అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం నేను చేసిన నేరమా..!!
- గ్రామపంచాయతీ ఆదాయాన్ని గండి కొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా..!!
- నాగారం గ్రామ సర్పంచ్ ధారావత్ స్వప్న




**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 19):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రూరల్ పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వప్న గత ఆదివారం రోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక పాలసీ ప్రకారం అక్రమంగా ఇసుక రవాణా చేయటం నేరం. కావున ఒక బాధ్యతగల సర్పంచ్ పదవిలో ఉన్న నేను మా గ్రామ పంచాయతీలో గత ఆదివారం రోజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కాటారపు యేసు అనే వ్యక్తి యొక్క ఇసుక ట్రాక్టర్ ఆపడం జరిగింది. ఈ క్రమంలో నన్ను దుర్భాషలాడుతూ నా భర్తపై దాడి చేయడం జరిగింది. ఈ విషయం సోషల్ మీడియా వేదికగా, స్థానిక మీడియా ప్రతినిధి ద్వారా సమాజానికి తెలియపరచడం జరిగింది. అనంతరం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అక్రమ ఇసుక ట్రాక్టర్ను పాల్వంచ రూరల్ పోలీస్ లు ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంతేకాకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ మా గ్రామ పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుపై, ఒకరిద్దరి లబ్ధిదారులతో కుమ్మక్కై ఇసుకను అక్కడక్కడ కుప్పలు కుప్పలుగా డంపింగ్లు చేసి, అర్ధరాత్రిలు ట్రాక్టర్ల ద్వారా జగన్నాధపురం, ఇందిరానగర్ కాలనీ, పాల్వంచ వంటి పట్టణాలకు అక్రమ ఇసుకను తరలించి, ఒక ట్రాక్టర్ ఇసుకను 4,000 నుండి 5000 వరకు అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయిన కాటారపు ఏసు అనే వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టి, ఎటువంటి ఆధారాలు లేకుండా కట్టుకథలతో, అబద్ధాలతో నాపై తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది. అక్రమ ఇసుక రవాణా విషయంలో గౌరవప్రదమైన సర్పంచ్ పదవిలో ఉన్న నాకు చాలా ఇబ్బందులకు గురిచేస్తూ, నా పరువుకి భంగం కల్పించడం వలన నేను ఎంతగానో మనస్థాపానికి గురయ్యానని, గ్రామ పంచాయతీ సర్పంచ్ గా, ఒక బాధ్యతగల పౌరురాలుగా నాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మీడియా వేదికగా తెలియజేస్తున్నాను. స్వతహాగా నేర చరిత్ర కలిగి అక్రమ ఇసుక వ్యాపారం చేసే వ్యక్తి నాపై తప్పుడు ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా ఉన్నది. కావున భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి, నాగారం గ్రామపంచాయతీలో 1/70 యాక్ట్, పీసా చట్టాన్ని ఉల్లంఘించి, గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ, అక్రమ ఇసుక రవాణాను అరికట్టి, నా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నానని, ఈ కార్యక్రమంలో కాంపాటి రంజిత్, పోలగాని పవన్, దుర్గారావు, రాము, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను ఘనంగా సన్మానించిన నియోజకవర్గ టీడిపి శ్రేణులు







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస నియోజక వర్గాన్ని ప్రయాసాలు, అడ్డంకులను అధిగమించి తెలుగుదేశం పార్టీని పలాస నియోజకవర్గంలో విజయవంతంగా తీరాలకు పరుగులు పెట్టించిన మా ప్రియతమ నాయకురాలు, పలాస శాసన సభ్యురాలు శ్రీమతి గౌతు శిరీష గారిని ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా విభాగ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని పలాస దేశము నేతలు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీమతి గౌతు శిరీష దుశాలవాతో, పుష్పమాల, అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మాట్లాడిన పలాస దేశము నాయకులు, "శ్రీమతి గౌతు శిరీష పలాస నియోజకవర్గంలో దేశము పార్టీను గట్టిగా నిలబెట్టిన నాయకురాలు. వారి కృషి, పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధత, ప్రజల సేవా మనస్సు ఈ గొప్ప బాధ్యతకు కారణం అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పార్టీను మరింత బలోపేతం చేసేలా ఆమె నాయకత్వం మార్గదర్శకంగా ఉంటుంది" అని మహిళా విభాగ నాయకులు మాట్లాడుతూ, సోదరి శిరీష మహిళలకు ఆదర్శంగా నిలిచారు. పలాసలో దేశము మహిళా శక్తిని బలపరిచినట్టు, రాష్ట్రవ్యాప్తంగా కూడా అలాగే చేస్తారు" అని అభినందించారు.శ్రీమతి గౌతు శిరీష స్పందిస్తూ కార్యకర్తల ఆదరణతో ఈ పదవి వచ్చింది. పలాస నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, దేశము పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా భవిష్యత్ ఎన్నికల్లో శ్రీమతి గౌతు శిరీష గారి నాయకత్వంలో మరిన్ని విజయాలు సాధిస్తామని, పేర్కొన్నారు.

# 'కృష్ణార్జున ఫౌండేషన్'ఆధ్వర్యంలో గడపగడపకు శివయ్య 'రెండో ఆధ్యాత్మిక వైభవోత్సవం.







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 19.:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ విఆర్‌పురం మండలం కృష్ణార్జున ఫౌండేషన్" ఆధ్వర్యంలో "గడపగడపకు శివయ్య"రెండో ఆధ్యాత్మిక వైభవోత్సవం కార్యక్రమం.పోలవరం జిల్లా, వర రామచంద్రపురం మండలం, వడ్డీగూడెం గ్రామం 'లో రంగ రంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఏలూరు శ్రీ శ్రీ చాముండేశ్వరి పీఠాధిపతి హిమాలయ శివ స్వామీజీ గారు విచ్చేసి.. శివలింగాభిషేకం చేసి ప్రతి ఒక్కరికి రుద్రాక్ష ధారణ చేయడం జరిగింది. తదుపరి 'సనాతన ధర్మం గొప్పదనం గురించి చెప్పి ప్రతి ఒక్కరి చేత హిందూ ధర్మ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి ఈ కార్యక్రమం నిర్వహించిన "కృష్ణార్జున ఫౌండేషన్" అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జునరావు'ని శివ స్వామిజీ అభినందించారు. మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారుగా 1000మంది భక్తులు పాల్గొన్నారు. గోపాలకృష్ణ నాయుడు గారు, బాగులు శ్రీనివాసరావు గారు, నోముల శ్రీనివాసరావు గారు,గోళ్ల వెంకన్న, హరిబాబు గారు,సత్యనారాయణ గారు,ములకాల సాయికృష్ణ మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# 22న గాంధీ భవన్ ఎదుట బిక్షాటన

- ఉద్యమకారుల జేఏసి అధ్యక్షుడు మట్టా రాజయ్య.



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,మన సమగ్ర ప్రజావాణి 19:** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 న గాంధీ భవన్ ఎదుట బిక్షాటన కార్యక్రమం ఉంటుందని జిల్లా లోని ఉద్యమకారులు తరలి రావాలని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మట్టా రాజయ్య ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుర్తింపు ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఉద్యమ కారుల డిమాండ్ లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు.ప్రకటన తెలిపిన వారిలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మట్టా రాధ,ఉపాధ్యక్షుడు శీలం శంకర్,ప్రధాన కార్యదర్శి కట్టేకోల మధు,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బండ సురేష్,కళ్ళెం లక్ష్మణ్,పంత కాని రవి,సాంబ శివ రావు లతో పాటు పలువురు ఉన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత మిద్దె.వెంకటేశ్వర్లు(మాజీ సర్పంచ్)మాదిగ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 19:** హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాచవారిగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి మిద్దె.వెంకటేశ్వర్లు మాదిగ(మాజీ సర్పంచ్) ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నారు,తాను చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మిద్దె.వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ,ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతబాబు మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రావూరి.విజయ భాస్కర్ మాదిగ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పిడమర్తి.నారాయణ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కస్తాల సైదులు మాదిగ టౌన్ అధ్యక్షులు రెడపంగు.రాము, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల.రవిమాదిగ మరియు జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపయోగంగా తుప్పు పట్టి ఉన్న టెలిఫోన్ టవర్ తో ప్రాణభయం

- దాసరపల్లి గ్రామ వాసుల ఆందోళన
- దీనిపై అధికారులు చర్యలు తీసుకొని తొలగించాలని డిమాండ్





**మన సమగ్ర ప్రజావాణి పాలమూరు :** మూసాపేట మండలం దాసరిపల్లి గ్రామంలోని నిరుపయోగంగా తుప్పు పట్టి ఉన్న టెలిఫోన్ టవర్ తో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజల ఇళ్లపై ఎప్పుడు కూలి పడుతుందో తెలియని ఆందోళనలో కాలనీవాసులు ఈ విషయంపై గ్రామ పెద్దలకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని పరిస్థితి నూతన పాలకవర్గాలైన ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజల ప్రాణాలకు హామీ ఇవ్వాలని కోరుతూ తమ ఇళ్లపై కూలితే భారీ ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని దీనిని గుర్తించి అధికారులు దీనిపై చర్యలు తీసుకొని తొలగించాలని దసరా పల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.....

# జర్నలిస్ట్ కర్రోళ్ల అన్నమ్మకు దళిత రత్న అవార్డు ప్రధానం.



**సిద్దిపేట్, ఏప్రిల్ 19, ప్రజావాణి:** భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్, బిఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు, దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్, చేతుల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు, దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వాళ్ల సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కర్రోళ్ల అన్నమ్మ తెలిపారు. ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డుకు కృషి చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్19:** పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోదాంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో,మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు ?2400 గిట్టుబాటు ధరను అందిస్తున్నదని తెలిపారు.పరిగి నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి,ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్,జిల్లా డీసీఎంఎస్ అధికారి వెంకటరమణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్,మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ డైరెక్టర్లు,ఆత్మ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.


# జగిత్యాల 'ప్రజా ఆశీర్వాద సభ' కు భారీగా తరలిరావాలి

- ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పిలుపు




**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 19 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 20, సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించ తలపెట్టిన "కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ"ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఈ సభకు ఎండపల్లి మండలం నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.... మండలం నుండి సుమారు 1500 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఈ సభకు హాజరయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశామని. నిర్దేశించిన సమయానికి అందరూ జగిత్యాల సభా ప్రాంగణానికి చేరుకుని, మన ప్రియతమ నాయకుడు కేసీఆర్ కు ఘనస్వాగతం పలకాలని కోరారు. పార్టీ పటిష్టతను చాటే విధంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పాల్గొని ఈ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను దిగ్విజయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాలు వదిలాడు



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని జోగంపల్లి సమీపంలోని చలివాగు ప్రాజెక్టు వద్ద ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది కాలువలో ఈతకు దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు గల్లంతయాడు స్థానికుల వివరాల ప్రకారం గీసుకొండ మండలం మునుగొండ గ్రామానికి చెందిన మధ్య బోయిన వెంకన్న పత్తిపాక గ్రామంలో తన బంధువు అయినా మధ్యబొయిన మొగిలి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యాడు ఈ క్రమంలో అనంతరం బంధువులతో కలిసి చలివాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లిన వెంకన్న కాలువలో ఈతకు దిగాడు ఈ సందర్భంగా నీటి ప్రవాహం ఎక్కువ ఉండటంతో అదుపు తప్పి గల్లంతయినాడు ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టి వెంకన్నను బయటకి తీశారు ఇది ఇలా ఉండగా ప్రాజెక్ట్ పరిసరాల ప్రాంతంలో ఈతకు వెళ్ళవద్దని పోలీసులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసి బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది యువకులు పట్టించుకోక పోవడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుద

# 21న శ్రీశైలానికి KRMB చైర్మన్!



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 19 (ప్రజావాణి)** ఈనెల 21న శ్రీశైలం డ్యామ్ ను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ సుబ్రాంగ్ షూ బిశ్వాస్ సందర్శించనున్నారు. శ్రీశైలం ఆనకట్ట స్థితిగతులను పరిశీలించనున్నారు. అనంతరం ఆంధ్ర, తెలంగాణ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం కానున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా నీటి అంశంలో నెలకొన్న వివదంపై ఆయన చర్చించే అవకాశం ఉంది.

# ప్రముఖ కళాకారుడు, రంగస్థల నటుడు, సీనియర్ జర్నలిస్టు ఎం.నాగేశ్వరరావు

- బైపల్లి గ్రామ సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికయ్యారు
- జర్నలిస్టుగా ఈనాడు, ఆంధ్రభూమి, సాక్షి, విశాలాంధ్ర పత్రికల్లో రిపోర్ట్ గా పనిచేసి
- విలేకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు
- కళాకారులు ఆదరణ ఎంతో అవసరం ఉందని
- రంగస్థల నటుడు నాగేశ్వరరావు. చెప్పారు












**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా లోని వజ్రపు కొత్తూరు మండలం బైపల్లి గ్రామానికి చెందిన పంచాయితీ మాజీ సర్పంచ్ కళాకారుడు , రంగస్థల నటుడు సీనియర్ జర్నలిస్టు ఎం నాగేశ్వర రావు సమగ్ర ప్రజావాణి ప్రతినిధి తో మాట్లాడుతూ ,కళల పట్ల ఆసక్తి ఉండాలే గానీ కళాకారునికి వయసు తో పనేముంది. కళా కారునికి రిటైర్మెంట్ తో పని లేదని, కళా మ తల్లికి సేవలు చేసి జీవితం సాగించాలని ప్రముఖ కళాకారుడు, రంగస్థల నటుడు మరియు మాజీ సర్పంచ్ మడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు బైపల్లి లో కలిసి నప్పుడు ఆయన నాటక అనుభవాలు మాటల్లోనే.... మేన మామగారు చీగటి కామేశ్వరరావు ఉపాధ్యాయుడు, రంగస్థల కళాకారుడు. ఆ రోజుల్లో నాటకాలకు మంచి ఆదరణ ఉండేదనీ అన్నారు వజ్రపు కొత్తూరు మండలము . బాతుపురం, పెదవంక గ్రామాలలో నాటకాల పట్ల శ్రద్ధ చూపించారు. ఆక్రమం లో " భక్త ప్రహ్లాద" నాటకంలో 8సంవత్సరాల వయస్సు లో నాకు చిన్న పాత్ర కల్పి చూరు. అనంతరం ఇంటర్మీడియట్ సమయంలో బైపల్లి గ్రామస్థులు తెప్పల క్రిష్ణమూర్తి " ఏక్ దినో కా సుల్తాన్ " నాటిక లో బుల్లి పీన్ గా శ్రీ నీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రదర్శన జరిగింది. 50 సంవత్సరాలుగా నాటక రంగంలో పలు పాత్రలు జరిగింది. పలు నాటకాలలో హీరోగాను, విలన్, హాస్య నటుడు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పలు నాటక, నాటికలకు దర్శకత్వం వహించారు. నాటక రంగంతో ఉంటూ 30 సంవత్సరాలుగా రిపోర్టర్ గా ఈనాడు, ఆంధ్ర భూమి, సాక్షి, విశాలాంధ్ర పత్రికలు పనిచేయడం జరిగింది. 1995 సంవత్సరం నుండి 2006 సంవత్సరం వరకు పంచాయితీ లో సేవలు చేశామన్నారు.నాటక రంగంలో విధి వ్రాత, రాధాకృష్ణ, అల్లూరు సీతారామ రాజు, జీవన జ్యోతి, కన్నీటి కాపురం, నా తి చరామి, మరో చరిత్ర, శీలానికి శిక్షలతో పాటు లాభం, అంతా భ్రాంతియే, ట్రి ట్ మెంట్, కైలాసం లో కోర్టు, ఆగండి కొంచెం ఆలోచించండి, పుటుక్కు జరజర డుబుక్ మే, రాయి నాటిక ప్రదర్శనలు జరిగింది. శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లోనూ, వజ్రపుకొత్తూరు, పల్లి సారధి, వంకులూరు, మెట్టూరు, కాశీ బుగ్గ, మర్రిపాడు, మా కన్న పల్లి, చిన కొత్తూరు గ్రామాలలో ప్రదర్శనలు జరిగాయని తెలిపారు. ఈ క్రమం లో " మంకినమ్మ." సినిమా లో నారదుడు గా పాత్ర పోషించి నట్లు తెలిపారు. విధి వ్రాత నాటకం లో ఒక దృశ్యం.,. ఆగండి కొంచెం ఆలోచించండి లో కానిస్టేబుల్ పాత్రలో నాగేశ్వర రావు, పుటుక్కు జరజర డుబుక్ మేలో చాకలి పాత్రలో నాగేశ్వర రావు. నటించి కళాకారుల మన్ననలు అందుకున్న ఘనత ఎం నాగేశ్వర రావు కే దక్కుతుంది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# ఇసుక దోపిడీ సామాన్యుడి ఇల్లు కట్టే కల కల్లలేనా

- ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని



**జమ్మికుంట ఏప్రిల్ 19 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట వీణవంక మండలాలలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారు అక్రమ రవాణాతో ఇసుక ఇల్లు కట్టుకునే సామాన్య ప్రజలు ఇల్లు కట్టలేని పరిస్థితి ఇసుక దొరికింది అనుకుంటే యాజమానుల దగ్గర జేబు దోపిడీ చేస్తున్నారు ధరలతో సామాన్య ప్రజలు ఇల్లు కట్టలేని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకు టోకెన్ ఇస్తున్నావా అని చెప్పి ఒక టాక్టర్ టోకెన్ లేక మరొక టాక్టర్ ఫోటోకి వస్తున్నారనిఆ ఇసుక మరో ట్రాక్టర్ యజమాని దోపిడి చేస్తున్నాడని సామాన్య మానవుడు కావాలంటే ఇల్లుకు ఇసుక కావాల్సిందే ఇసుక లేని ఇల్లు కట్టలేని పరిస్థితి కాబట్టి ఇసుక యజమానులు ఇష్టానుసారంగా 4000.నుంచి 5000 రు. ఇవ్వందే ఇసుక పోయడం లేదు మరి ప్రజలకు ఇసుక లేనిదే ఇల్లు కట్టలేని పరిస్థితిలో కాబట్టి ఇప్పుడు అక్కడ పోలీసులు నాలుగు దిక్కుల పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని అంటున్నారు. ఈ చెక్ పోస్టులు భారీ లారీల కోసమేన ఇతర రాష్ట్రాలకు వెళ్లడానికేనా మరి ఇక్కడి ప్రజలకు ఇసుకతో ఇల్లు కట్టుకున్న పరిస్థితి లేదా మాయి ఇల్లు కావా ఆవేశంతో ప్రజలు అయినా ఇసుక యజమానులు పోలీసుల కళ్ళు కప్పి వంకర దారిలో ట్రాక్టర్లు నడిపిస్తూ ఇసుక దోపిడి చేస్తున్నారు యజమానులు అయినా పోలీసులకు కంటపడకుండా 5000. 6000 రూపాయలచొప్పున.ఇస్కాఅముతున్నారని మేము కొనుక్కొని పరిస్థితి ఇల్లు కట్టేది ఎలా ప్రజలు వాబోతున్నారు ప్రభుత్వం ఇదేనా ఇసుక ఎక్కడో నుంచో వచ్చి లారీలకొది వేలాది లారీలతో వచ్చి నియోజకవర్గం నుంచి ఇసుక రవాణా చేస్తున్నారు వారికే నా చెక్పోస్టులుమా ఇసుక ఇక్కడ కావాలంటే లేదంటు న్నారు మా ఇసుకను మీముకొనలేనిపరిస్థితి. ఏర్పడుతుందని. ప్రజలులబోదిబో.మొత్తుకుంటున్నారు పోలీసులు ఇసుక ట్రాక్టర్ల.యజమానులు కుమ్మక్కై ట్రాక్టర్లు దొంగ చాటుగా ఉదయం 4 గంటల నుంచి మొదలుపెడితే ఒకటే భారీగా వాహనాలతో రావడంతో ప్రజలు ఉదయం లేచి వారు వాకింగ్ వెళ్లేవారు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ట్రాక్టర్ల డ్రైవర్లు పోలీసుల భయాలతో ఇష్టాను సారంగా డ్రైవింగ్ చేస్తున్నారని ఎప్పుడు వచ్చి ట్రాక్టర్ మీద పడతదో అనే భయంతో వణికిపోతున్నామని మహిళలు వాపోతున్నారుప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వాకింగ్ చేస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం మా ఇసుకను ఫ్రీగా చేయండి మాకు సరైన ధరలకు ఇస్తేనే మేము ఇల్లు కట్టుకుంటామని ప్రజలు అంటున్నారు ఇసుక ట్రాక్టర్ల యజమానులు కూడా ప్రజల బాధలను అర్థం చేసుకొని తక్కువ ధరకే ఇసుక సప్లై చేయాలని వేడుకుంటున్నారు లేని పక్షంలో ఇలాగనే ధరలు ఉంటే రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేస్తామని అంటున్నారు భారీ వాహనాలతో మాఇసుకతరలిస్తున్నారు. అడ్డుకుంటామని అంటున్నారు నడవకుండా చేస్తామని ప్రజలు ఆవేశంతో అంటున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల కు గత రెండు నెలలుగా జిల్లా లోని పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

- అలాగే ఆరు నెలలు నుండి పైగా ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికుల బకాయి జీతాలను చెల్లించాలని
- లేనట్లయితే కరీంనగర్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేపడుతామని
- సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు




**జమ్మికుంట ఏప్రిల్ 19 (ప్రజావాణి):** హుజురాబాద్ సిఐటియు మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులను మోసం చేస్తున్నాయని, పత్రికలు వివిధ ఛానల్ ద్వారా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా దేశవ్యాప్తంగా అంన్ స్కిల్డ్ వర్కర్ కు దినసరి వేతనం 783, సెమీస్కిల్డ్ వర్కర్ కి 868 రూపాయలు, స్కిల్డ్ వర్కర్ కి 954 రూపాయలు అలాగే హై స్పీడ్ వర్కర్ కి 1035, అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన కార్మిక 4 లేబర్ కోడ్లచట్టం ద్వారా, అమలవుతాయని, దేశంలోని కార్మిక వర్గానికి మేలు జరుగుతుందని ఒక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఆర్ బాట ప్రచారాలు చేసిన ప్రభుత్వాలకు ఇచ్చే 9500 వేతనాలు కూడా ప్రతి నెల ఇవ్వకుండా కుటుంబాలు గడవలేని దీనస్థితిలో ఉన్న పంచాయతీ కార్మికులను అడిగితే తెలుస్తుంది రాష్ట్ర ప్రజా పరిపాలన, మోడీ వచ్చేదిన్ దొందు దొందే అన్నట్లుగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలతో కార్మికుల కొనుగోలు శక్తి పడిపోయి కనీస వేతనాలు అందక కుటుంబాలు పోషించుకోవడం దుర్భరమైన పరిస్థితులు దాపరించాయని, మోసపూరిత ప్రకటనతో కార్మికులనుమభ్యపెడుతున్నాయని ప్రభుత్వాలు కార్మికులందరు ఐక్యమై పోరాటాలు నిర్వహిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చొప్పదండి బిక్షపతి, మరలమరి రవి ఆకునూరి సుధాక ర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ సర్పంచ్ గడ్డం రచన మధుకర్.

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో అండర్-19 యువకుల కోసం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.గ్రామంలోని యువకులను ఆరు జట్లుగా విభజించి ఐక్యంగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్న మాజీద్ కమిటీ సభ్యులను సర్పంచ్ అభినందించారు. యువకులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. అలాగే డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు కొండ భరత్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, సంకరి శ్రీనివాస్, శ్రీపతి రవి, దుబాషి రమేష్, దిడ్డి సందీప్, తాటిపాముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి..

- వెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





**మధిర ఆర్ సి మన ప్రజావాణి ఏప్రిల్ 19:**ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మార్క్ ఫెడ్ సౌజన్యంతో,పిఎసిఎస్ అధ్వర్యంలో మొక్కజొన్నను కోనుగోలు చేస్తోందన్నారు..మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 నిర్ణయించిందన్నారు..రైతులంతా కోనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. మొక్కజొన్న పంట కోసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.. దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు.. కోనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్,కందిమళ్ళ వీరబాబు, పసుపులేటి దేవేందర్,మహిళా అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ, బుచ్చి రామయ్య,కందుల రంగారావు తదితరులు పాల్గొన్నారు..

# సాంస్కృతిక కార్యక్రమాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 19 (ప్ర జా వా ణి )**దేవస్థానంం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (19.04.2026) శ్రీ సౌఖ్య నృత్య కళానికేతన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివ శివ శంకరా, శంభో..శివశంభో, లింగాష్టకం, శివతాండవం తదితర గీతాలకు పూజిత, అక్షయ, వేదాంతం వసుంధర, వెన్నెల, లక్ష్మి జాహ్నవి, భవ్యశ్రీ, ధాత్రిశ్రీ, శ్రావణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# పల్లకీ ఉత్సవం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 19 (ప్ర జావాణి ):**లోకకల్యాణంకోనం దేవస్థానం ఈ రోజు రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# పేద విద్యుత్ వినియోగదారులకు శుభవార్త

- రాయితీ ధరలతో కొత్త విద్యుత్ కనెక్షన్లు.
- ఎన్పీడీసీఎల్ ఉత్తర్వులు జారీ

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలోని పేద తరగతి (బీపీఎల్ ) విద్యుత్ వినియోగదారులకు ఎన్పీడీసీఎల్ శుభవార్త తెలిపింది. మీటర్ లేని అర్హులైన పేద కుటుంబాలకు రాయితీ ధరలతో కొత్త విద్యుత్ సర్వీసులను మంజూరు చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణుమాధవ్ తెలిపారు.500 వాట్ల లోపు విద్యుత్ వినియోగించే కుటుంబాల సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు ఈ పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు అతి తక్కువ రుసుముతో కొత్త కనెక్షన్ పొందవచ్చని వెల్లడించారు.

చెల్లించాల్సిన రుసుములు

1,దరఖాస్తు రుసుము -- రూ. 25

2,సర్వీస్ లైన్ ఛార్జీలు -- రూ. 500

3,డెవలప్మెంట్ ఛార్జీలు -- రూ. 600

4,సెక్యూరిటీ డిపాజిట్ -- రూ. 200

5,మొత్తం రుసుము: రూ. 1325 మాత్రమే

అవసరమైన వివరాలు

ఆధార్ కార్డు నంబర్, రేషన్ కార్డు నంబర్, మొబైల్ నంబర్, సెన్సస్ ఐడీ, పుట్టిన తేదీ, లింగం, సామాజిక వర్గం, వృత్తి, ఇంటి నంబర్, వార్డు నంబర్, గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ ఐడీ, జిల్లా ఐడీ వివరాలను అధికారులకు సమర్పించాలని సూచించారు.రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలోని అర్హులైన బీపీఎల్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే తమ విద్యుత్ కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు కోరారు.

# చౌడేపల్లిలో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పిలుపు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 19:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చౌడేపల్లి మండలంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అలాగే అఖిలాండం వద్ద 76 కొబ్బరికాయలతో ప్రత్యేక అభిషేకాలు చేసి నాయకుడికి ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థనలు చేయనున్నారు.అనంతరం చౌడేపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సేవను కూడా ప్రోత్సహించాలని పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# దిగుబడి లేక దిగాల్లో జీడి రైతులు..

- పెట్టుబడులకు రాని పంట దిగుబడులు
- అర్థిక ఇబ్బందుల్లో జీడి రైతులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి:**ఉద్దాన ప్రాంతము ప్రజలకు ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు ఏడాది ప్రకృతి పగ వల్ల జీడి పూతపిందె దశలోనే ఉండి రైతులకు నిరాశే మిగిలిందని రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు . ఉద్దాన ప్రాంతము లో పండిస్తున్న జీడి పంటకు ఈ ఏడాది ప్రకృతి పగ వల్ల జీడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ రైతులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.ఏడాది లో ఉగాది పండుగ కు ముహూర్తము అమ్మకాలు చేసే జీడీ పంటకు ఈ ఏడాది ప్రకృతి కోపము వల్ల పంట కు పండడం లేదని ఇక్కడ రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు లేక పోవడము వల్ల జీడి పంట కు ఇబ్బంది పడుతున్నారు . వడ్డీలకు అప్పులు చేసి వ్యవసాయము చేసిన రైతులకు ఈ ఏడాది ప్రకృతి కోపము వల్ల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి జీడి తోటల్లోనీ కొమ్మలు తొలగింపు అలాగే ఆకులు తీయడం , పురుగు మందులు కూడా వేశామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నష్ట పోతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

- జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు నివసిస్తున్న ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ కు తప్పిన పెను ప్రమాదం



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 19 అందోల్ జోగిపేట్** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో కొన్ని రోజులు ల నుంచి భారీగా ఎండలు కొట్టడంతో ప్రజలు బయటికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణం మారడంతో ఈదురుగాలులతో వర్షం రావడంతో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉంటున్నటువంటి ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు వర్షం రావడంతో మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉన్నటువంటి షెడ్డులోకి వెళ్లే క్రమంలో పెద్ద చెట్టు విరిగి షెడ్ పై పడింది గమనించినటువంటి డ్రైవర్ అక్కడ నుండి వెళ్లడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ప్రమాదం తప్పడంతో అక్కడ ఉన్నటువంటి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంగా ఉన్నటువంటి చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ప్రజలు సూచించారు.

# మొక్కజొన్న అదనపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- గంటల తరబడి ఎదురుచూస్తున్నా దొరకని బార్దాన్
- రైతుల ఇబ్బందులను పట్టించుకోరా? -- ఎంసీపీఐ (యు) మండల కార్యదర్శి జన్ను రమేష్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజావాణి):**మండలంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే అదనపు మార్క్ ఫైడ్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ(యు) పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఒకే సెంటర్‌తో అవస్థలు

చెన్నారావుపేట మండల పరిధిలో 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ఇంత పెద్ద మండలానికి కేవలం ఒకే ఒక కొనుగోలు కేంద్రాన్ని కేటాయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి మొక్కజొన్నలు తీసుకువచ్చిన రైతులకు కనీసం ఆరబెట్టుకోవడానికి సరిపడా స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

బార్దాన్ కొరత -- నిలిచిపోయిన రవాణా

రైతులకు సకాలంలో బార్దాన్ గన్నీ బ్యాగులు అందకపోవడం వల్ల మొక్కజొన్నలు రోజుల తరబడి సెంటర్లలోనే నిల్వ ఉండిపోతున్నా యని జన్ను రమేష్ విమర్శించా రు.వెంటనే బస్తాలు పంపిణీ చేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్రాన్స్‌పోర్ట్ చేయాలని కోరారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా సెంటర్ల వద్ద రైతులకు టెంట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలి.తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, జల్లెడ పట్టే విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మొక్కజొన్నలు ఆరబెట్టుకోవడానికి రైతులకు అవసరమైన పరదాలను ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బోయకొండలో భక్తుల వెల్లువ గంగమ్మ తల్లి దర్శనానికి భారీ రద్దీ



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 19:**శక్తి క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన బోయకొండ గంగమ్మ ఆలయం లో ఆదివారం భక్తుల రద్దీ కిక్కిరిసింది. కొండ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రం నలుమూలలతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీగా యాత్రికులు తరలివచ్చారు. దీంతో బోయకొండ పరిసర ప్రాంతమంతా భక్తజనసంద్రమైంది.ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి తెల్లవారుజామునే విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడి స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి వేచిచూశారు. సాయంత్రం వరకు అన్ని క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు తాగునీరు, నీడ సదుపాయాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయించారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై చిన్నారెడ్డప్పతో పాటు పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.మొత్తంగా కొండ దినోత్సవం సందర్భంగా బోయకొండలో భక్తుల సందడి నెలకొని, ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.

# హైతాబాద్ లో విచ్చల విడిగా బెల్టు షాపులు

- అధిక ధరలకు మద్యం విక్రయం
- మద్యానికి బానిసైన యువత
- తక్షణమే మూసివేయాలని గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య డిమాండ్





**షాబాద్// ఏప్రిల్ 19( ప్రజావాణి ):**షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు ఏరులై పారుతున్నాయి. గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య చొరవ మేరకు ఈ బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ప్రయత్నించిన అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. హైతాబాద్ గ్రామంలో సుమారు 6 కీరణ, జనరల్ స్టోర్ షాప్ లలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.గ్రామ ప్రజలు,అధికారులు ఎంత చెప్పిన విషయాన్ని మరిచి అమ్మకాలు చేయడం గ్రామస్తులకు ఆగ్రహం తెప్పిస్తుంది. ఈ విధానం ఇలాగే కొనసాగితే గ్రామంలోని అనేక కుటుంబాలు రోడ్డు నా పడతాయని గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్న అబ్కారీ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు తడుపుకుంటునట్లు స్థానికులు అంటున్నారు. అధికారులు ఇప్పటికైన స్పందించి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# మొక్కజొన్న రైతు అరిగోస.. సర్కారుది మౌనరాగమే!

- కొనుగోళ్లు లేక విలవిల.. ప్రకృతి వైపరీత్యాలతో కుదేలు
- తక్షణమే రైతు భరోసా విడు దల చేయాలి: బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ డిమాండ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 ప్రజావాణి** మొక్కజొన్న పండించిన రైతుకు కష్టాలు తప్పడం లేదు అటు ప్రకృతి కన్నెర్ర చేయడం, ఇటు ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియలో తాత్సార్యం చేయడంతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

మాటలకే పరిమితమైన సర్కార్

పగలు ఎండలో చెమట చిందించి, రాత్రి అప్పుల భారంతో నిద్రలేకుండా గడుపుతున్న రైతుకు ప్రభుత్వం అండగా నిలవడంలో విఫలమైందని రాజేష్ విమర్శించారు.పంట పండితే గిట్టుబాటు ధర లేదు.. పండకపోతే ఆదాయం లేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టాల్లో కూరుకుపోతుంటే, సర్కార్ మాత్రం కేవలం మాటలకే పరిమితమవుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ముందు వంగి దండాలు పెట్టిన నాయకులు, ఇప్పుడు వారి కష్టాలను చూసే ధైర్యం కూడా చేయడం లేదని ఎద్దేవా చేశారు.

ప్రజాపాలన అంటే ఇదేనా?

మొక్కజొన్న రైతు నష్టాల్లో మునిగిపోతుంటే ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తోందని ఆయన ప్రశ్నించారు. రైతు బతికితేనే దేశం, ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, కానీ ప్రస్తుత పరిస్థితులు రైతును ఆత్మహత్యల దిశగా నెట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యమని, రైతులకు కనీస గౌరవం దక్కడం లేదని దుయ్యబట్టారు.రైతుల పక్షాన అమ్మ రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి మొక్కజొన్న సేకరణను వేగవంతం చేయాలి.నిలిచిపోయిన రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు తక్షణమే సర్వే నిర్వహించి, నష్టపరిహారం చెల్లించాలి. ఇక మాటలు చాలు.. చర్యలు కావాలి. రైతు కష్టానికి న్యాయం జరగకపోతే, మొక్కజొన్న రైతులంతా ఏకమై గర్జిస్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే రైతులతో కలిసి భారీ ఎత్తునధర్నా కార్యక్రమాలు చేపడతాం అని రాజేష్ హెచ్చరించారు.

# పద్మశాలి మహిళాజిల్లా అధ్యక్షురాలిగా కందికట్ల పద్మ ఎన్నిక




తెలంగాణ చేనేత ఐక్య వేదిక
TELANGANA HANDLOOM UNITED FORUM

**జమ్మికుంట ఏప్రిల్ 19 (ప్రజావాణి)ద:**తెలంగాణ రాష్ట్ర పద్మశాలి చేనేత ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం మహిళా విభాగ నూతన అధ్యక్షురాలిగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ఒకటవ వార్డు చెందిన కందికట్ల పద్మను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పద్మశాలి మహిళా విభాగం నూతన అధ్యక్షురాలు కందికట్ల పద్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్య తలు అప్పగించిన సంఘ పెద్దలు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు పద్మశాలీల సంక్షేమం ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు

# పాడి గేదెల పథకం దరఖాస్తు గడువు 23/04/2026 వరకు పొడిగింపు..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 19:**షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 అమలు చేస్తున్న పాడి గేదెల పథకానికి దరఖాస్తుల గడువును రాష్ట ఎస్.సి కార్పొరేషన్ పొడిగించడశీ జరిగింది. మొదట నిర్ణయించిన గడువు 16.04.2026 ముగియడంతో,ఇప్పుడు ఏప్రిల్ 23,2026 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం 10 గుంటల వ్యవసాయ భూమి గల షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు అధికారిక పోర్టల్ https://tgob-mms.cgg.gov.in ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి కల్పించారు. అనంతరం,దరఖాస్తు ప్రతిని డౌన్లోడ్ చేసుకొని అవసరమైన పత్రాలను జత చేసి ఎంపిడిఒ కార్యాలయం లేదా పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుంది.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ.బాబు మోజెస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సి.కార్పొరేషన్ తెలియజేశారు........ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం, వికారాబాద్

# మైనర్ బాలికకు మాయమాటలు.. నగదు, బంగారంతో ఉడాయించిన విద్యార్థులు

- ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై కేసు నమోదు




**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజావాణి):**ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను నమ్మించి, ఇంట్లోని నగదు, బంగారంతో ఉడాయించిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై చెన్నారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఒక తండాకు చెందిన మైనర్ బాలిక (8వ తరగతి) నివాసానికి, ఈ నెల 12వ తేదీన పక్క గ్రామానికి చెందిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు వెళ్లారు. వారిలో ఒక విద్యార్థి సదరు బాలికకు నిన్ను ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటాను అంటూ మాయమాటలు చెప్పి నమ్మించాడు.బాలికను మాటల్లో పెట్టి, ఆమె ఇంట్లో ఉన్న రూ. 3 లక్షల విలువైన 2 తులాల బంగారు గొలుసుతో పాటు రూ. 50 వేల నగదును దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలు జరిగిన విషయాన్ని గమనించి ఫిర్యాదు చేయడంతో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

- రోడ్డు భద్రత మాసోత్సవంలో రంగోలి పోటీల్లో ప్రథమ స్థానం



**సిరిసిల్ల /ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా డీటీవో ఆధ్వర్యంలో నిర్వహించిన "రోడ్డు భద్రత మాసోత్సవం" సందర్భంగా జరిగిన రంగోలి పోటీల్లో స్థానిక అశోక్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యార్థులు జి. అమూల్య, వి. సంజన, వినీత, మాన్యశ్రీ, శ్రీష్మశ్రీలు పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించారు. విజేతలకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీటీవో లక్ష్మణ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి హాజరై భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు.

# అందే వీరయ్య దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు





**చిలుకూరు ఏప్రిల్19(ప్రజావాణి):** చిలుకూరు మండలం ఆచార్యులు గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అందె వీరయ్య దశదినకర్మ కార్యక్రమానికి మండల ప్రతినిధులు హాజరైన పూలమాలలు వేసి నివాళులర్పించినారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నాగేంద్రబాబు. ప్రశాంతికోటయ్య , బేతవోలు సర్పంచ్ ఒట్టికూటి నాగయ్య ,పోలేని గూడెం సర్పంచ్ బాదే లింగయ్య,ఎర్నేని రత్న కుమార్,మైలార్శెట్టి భాస్కర్,రావెళ్ల కృష్ణారావు ,లైటింగ్ ప్రసాద్, మైలార్శెట్టి రాంబాబు, బేరి రమేష్,మాజీ సొసైటీ నెంబర్ చందా శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మైలారి శెట్టి రాంబాబు, బేరి తిరుపతయ్య, వెంకయ్య, నర్సిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల ముంగిటకు కార్పొరేట్ వైద్యం..

- ఆపదలో అండగా స్వర్ణ భారతి ట్రస్ట్ దాతృత్వం..
- పేదలకు స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం..
- జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు..





**కోదాడ, ఏప్రిల్ 19/ప్రజావాణి :**?నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ శ్రీకర ఆసుపత్రి నిపుణులు ఆర్థోపెడిక్ సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు ఇరువురు కలిసి 485 మంది రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అందుకుగాను ఎంతో సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులు భరత్ రెడ్డి, కృష్ణ చైతన్యాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు, ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ఓరుగంటి కిట్టు, సంయుక్త కార్యదర్శి యాదా సుధాకర్,ట్రస్ట్ స్వయం సేవక్ సభ్యులు చీదేళ్ళహనుమంతరావు,దేవరశెట్టి శంకర్రావు, కాళంగి వెంకటేశ్వర్లు నాగుబండి పురుషోత్తం, పొత్తుమూర్తు విద్యాసాగర్, ట్రస్ట్ సందానకర్త వెంపటి వెంకట రమణ,వంగవీటి రంగారావు, ట్రస్ట్ యువత విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,పైడిమర్రి సతీష్,మహిళా విభాగ నాయకులు వంకాయల స్వాతి,వంగవీటి సత్య,నాగరాణి,అన్నం పుష్ప, కోత్తూరి విజయ,కందిబండ విజయ, నాగుబండి రమాదేవి తదితరులు పాల్గొనారు.

# 28న సింగరేణి బకాయిల వసూలకై చలో విద్యుత్ సౌధ

- చలో విద్యుత్ సౌధకు కార్మిక వర్గం తరలిరావాలి



**(మన ప్రజావాణి), మందమర్రి:- ఏప్రిల్ 19:**సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పెరిగిపోతున్నందున,వాటి వసూలకై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న హైదరాబాద్ లో చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కార్మికులందరూ మద్దతు పలికి, హైదరాబాద్ లోని విద్యుత్ సౌధ కు తరలిరావాలని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో చలో విద్యుత్ సౌధ కార్యక్రమం విజయవంతం కొరకు యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులు కష్టపడి పనిచేసి సింగరేణిని లాభాల్లోకి తీసుకొని వచ్చినప్పుడు తమ గొప్పతనంగా చెప్పుకునే ప్రభుత్వాలు, తమ ఆధ్వర్యంలోని విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పేరుకుపోతుంటే, వాటి వసూలుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బకాయిలు పెరిగిపోతున్నందున నిధుల కొరత తో కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించలేకపోవడం, వైద్య సదుపాయాలు కల్పించలేకపోవడం, క్వార్టర్ల రిపేరు, క్వార్టర్ లేని కార్మికులకు ఇంటి కిరాయి చెల్లించకపోవడం వంటివి చేస్తూ, కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం చేస్తున్నారని ఆరోపించారు. బకాయిలు ఉన్న సంస్థలకు సింగరేణి నుండి బొగ్గు సరఫరా, ఎస్టిపిపి నుండి విద్యుత్ ఇవ్వడం నిలిపి వేయాలని సూచించారు. సింగరేణికి వచ్చిన లాభాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెంట్లు, సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులు తీసుకోవాడంలో చూపే శ్రద్ధ, సింగరేణి బకాయిల వసూలలో ప్రభుత్వాలు చూపెట్టి, సింగరేణి సంస్థను ఆర్థికంగా బ్రతికించాలని కోరారు. అసెంబ్లీలో బకాయిల గురించి మాట్లాడకుండా నిరాశకు గురి చేశారని, చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లిలో మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రకటించిన మెడికల్ బోర్డును సైతం ఏర్పాటు చేయించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బకాయిలు వసూలు చేసుకోకుండా ఎన్ని లాభాలు వచ్చిన ఫలితం ఉండదని తెలిపారు. ఇప్పటికే సింగరేణి యాజమాన్యం కార్మికుల వేతనాలు, ఇతర ఆర్థిక అవసరాల దృష్ట్యా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నదన్నారు. దీంతో సింగరేణి బకాయిలు పెరగడంతో పాటు తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు కట్టడం వంటి వాటి వలన సింగరేణికి మరింత నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణిపై గొప్పలు చెప్పే ప్రజాప్రతినిధులు అవసరమైతే బకాయిలు ఇప్పించి, సింగరేణిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జోరుక వెంకటేష్,ధనిశెట్టి సురేష్,బద్రి ఆదర్శ్,బాసబోయిన కుమారస్వామి, బుద్దే సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ కలవల శ్రీనివాస్, కరుణాకర్, జుట్టు అజయ్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ , యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత కాకా వెంకటస్వామి - కళావతమ్మ ల జ్ఞాపకార్థం పెరుగన్నం, మజ్జిగ పంపిణీ ప్రారంభం



**(మన ప్రజావాణి), మందమర్రి:- ఏప్రిల్ 19:**పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి - కళావతమ్మ జ్ఞాపకార్థం అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా పెరుగన్నం, మజ్జిగ, త్రాగునీరు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ లు హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఆదివారం పెరుగన్నం, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని, వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రతిరోజు త్రాగునీరు పంపిణీ చేస్తామని తెలిపారు. జూన్ చివరి వారం వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాకా వెంకటస్వామి ఎప్పుడు నిరుపేదల కోసం పరితపించే వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో బుల్లెట్ గాయాల బారిన పడి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కాకా వెంకటస్వామి అని తెలిపారు. సింగరేణి కార్మికుల పెన్షన్ స్కీమ్ తీసుకు వచ్చి అండగా నిలిచారని, అదేవిధంగా సింగరేణి సంస్థ నష్టాల బాటలో ఉన్నప్పుడు ఎన్టిపిసి నుండి రుణం ఇప్పించి, సింగరేణిని కాపాడి, లక్ష మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించిన గొప్ప కార్మిక పక్షపాతి కాకా వెంకటస్వామి అని కొనియాడారు. గడిచిన 60 ఏళ్లుగా కాకా కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్లో సేవలు అందిస్తుందని తెలిపారు. కాకా స్పూర్తితో ఆయన కుమారుడు వివేక్ వెంకటస్వామి, మనవడు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ఆయన ఆశయాలను నెరవేరుస్తారన్నారు. తండ్రి బాటలోనే రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం మంత్రి వివేక్ వెంకటస్వామి పదవులకు సైతం రాజీనామా చేశారని, ఉద్యమకారులకు అన్ని విధాలుగా అండగా నిలిచారని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సంవత్సరాలుగా కాకా కుటుంబం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కాకా కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని, పేదలకు తనవంతు బాధ్యతగా సేవలను అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# బొడ్రాయి ఉత్సవాల్లో మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు

- అంతిరెడ్డిగూడలో ఘనంగా పండుగ -- ఉత్సవాలకు 51,000 విరాళం
- శాలువాతో సత్కరించిన మహేందర్ గౌడ్









**షాబాద్//ఏప్రిల్: 19( ప్రజావాణి):** షాబాద్ మండలంలోని అంతిరెడ్డిగూడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి పండుగ ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండుగ ఉత్సవాల నిర్వహణకు తన వంతు సహాయంగా 51,000 రూపాయలు విరాళాన్ని అందజేశారు. గ్రామస్థులతో కలిసి ఉత్సవాలను ఆనందంగా జరుపుకుంటూ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నన్ను ఎవరు బ్లాక్మెయిల్ చేయలేదు మొగిలి ఏకంబర్ నాయుడు



**బంగారుపాలెం ఏప్రిల్ 19 ప్రజావాణి:** బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో ఉన్న ఏకాంబరం నాయుడు మాట్లాడుతూ తనను మొగిలి గ్రామానికి చెందిన అర్చకులు మంజునాథ్ బ్లాక్ మెయిల్ చేశాడని మొగిలి గ్రామ ఎక్స్ సర్పంచ్ కుమారుడు దేవపత్ని మంజునాథ్ ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారని తనను ఎవరు బ్లాక్ మెయిల్ చేయలేదని తనపై తప్పుడు ఫిర్యాదులు చేయడం మానుకోవాలని కోరారు ఈ సందర్భంగా మొగిలి గ్రామ అర్చకులు మంజునాథ మాట్లాడుతూ మొగిలి మాజీ సర్పంచ్ కుమారుడు దేవపత్ని మంజునాథ్ తనపై మొగిలి శివయ్య భూములను దొంగ రిజిస్టర్లు చేసి భూమిని అమ్ముకున్నానని మీడియా సమావేశం తెలిపారని ఆ భూమి తన పూర్వీకుల నుండి వచ్చినదని తను ఎలాంటి గుడి మాన్యాలు ఆక్రమించుకుని అమ్మలేదని అలా నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. మొగిలి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గోపీనాథ్ మాట్లాడుతూ గుడి మాన్యాలను ఆక్రమించుకొని మంజునాథ్ ఇండ్లు దుకాణాలు కట్టుకొని బాడుగలకు ఇచ్చారని గతంలో తను కంటైనర్ ద్వారా ప్రభుత్వ భూములు అంగిడి పెట్టుకుంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తను రౌడీలా ప్రవర్తించి తన కంటైనర్ అంగిడి రూముని ట్రాక్టర్ ద్వారా ఢీకొని 3 లక్షల రూపాయలు సరుకులు నష్టం చేశారని 2022 లో పద్ధతిలో ఉద్యోగం నిర్వహిస్తున్నారని ఉద్యోగంలో తొలగించినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం చేస్తున్న పథకాలు ఆకర్షితుడై 2022లో బిజెపిలో చేరి పార్టీ అభివృద్ధికి సహకరిస్తానని మొగిలి ఎక్స్ సర్పంచ్ కుమారుడు మంజునాథ్ గతంలో వైయస్సార్ పార్టీ తరపున గెలుపొంది తెలుగుదేశంలో చేరాడని అది గుర్తుపెట్టుకోవాలని అన్నారు సుబ్రమణ్యం మాట్లాడుతూ పెయింటింగ్ ల పేరుతో మొగిలి గోపుర వెయిటింగ్ చేస్తామని డబ్బులు లెక్కల చెప్పలేదని అనవసరంగా అర్చకులపై నింద మోపడం మానుకోవాలని అన్నారు. తులసి రామ్ నాయుడు మాట్లాడుతూ దేవరకొండ నిధులను దుర్వినియోగం చేశాడని దీనిపై మండల అధికారులు విచారించి న్యాయం చేయాలని కోరారు. మొగిలి పంచాయితీ ఎక్స్ వార్డ్ నెంబర్ సురేంద్ర మాట్లాడుతూ మంజునాథ్ గతంలో ఫ్యాక్టరీ నుండి మామూలు ఇవ్వాలని తనను కోరగా ఒకటిన్నర లక్ష రూపాయలు తీసి ఇచ్చానని ఇంకా తీసి ఒక పోవడంతో తనను ఫ్యాక్టరీని నుండి తీసేయాలని ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఒత్తిడి చేశారని పంచాయతీ నిధులు పనులు చేయకనే లక్షలాది రూపాయలు డ్రా చేశాడని అధికారులు విచారించి పంచాయతీ నిధులను రాబట్టాలని కోరారు. మొగలి గ్రామస్తులు హేమ మచంద్ర నాయుడు మాట్లాడుతూ పంచాయతీలో మొగిలి శివాలయం ఆక్రమించుకొని ఇతరులను వేధించడం మానుకోవాలని మొగిలి ఆలయం నందు అర్చకులు ఎవరు అక్రమాలకు పాల్పడలేదని ఇకనైనా నిందలు ఆపి మొగిలి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని లేకపోతే గ్రామస్తుల నుండి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుల సర్వే నిపుణుల కమిటీకి ధన్యవాదాలు

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 ప్రజావాణి :** దేశ చరిత్రలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్ అన్నారు. కుల గణన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించిన కుల సర్వే నిపుణుల కమిటీకి, ప్రత్యేకంగా కమిటీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కుల గణన చేస్తామని మాటలకే పరిమితమై కాలయాపన చేసిందని, కానీ ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వేను విజయవంతంగా పూర్తి చేసిందని కొనియాడారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రాజకీయంగా, ఆర్థికంగా సముచిత వాటా కల్పించేందుకు ఈ కుల గణన ఎంతో దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని కన్నం సందీప్ పేర్కొన్నారు. తమ సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి, నిపుణుల కమిటీకి ఎస్సీ సెల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి సెపక్టోబాల్ క్రీడల్లో ప్రశంస పత్రాలు అందుకున్న

- గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 19:** జగిత్యాల జిల్లా మల్యాలలో తెలంగాణ రాష్ట్ర సెప్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సెప్టోబాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రశంస పత్రాలు అందుకున్నారు. తెలంగాణ సెప్టోబాల్ అసోసియేషన్ బాధ్యులు ఓదెల్ యాదవ్ చేతుల మీదుగా విద్యార్థులు ఎస్. వరసిద్ధు, కే. శ్రీనాథ్, సాయి చరణ్, జశ్వంత్, మహేందర్, సుప్రీత్ ప్రశంస పత్రాలు స్వీకరించారు. విద్యార్థుల ప్రతిభపై గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందనలు తెలియజేస్తూ, జాతీయస్థాయిలో కూడా అర్హత సాధించాలని ఆకాంక్షించారు. వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై సంతోషం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి



**మంథని. మన ప్రజావాణి.** మంతని లో ఈరోజు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్. సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు మంతని లోనిఅన్ని కార్మికుల సంఘాలను ఆహ్వానించడం జరిగింది ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిదగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీములు ఆర్టిసి కార్మికులు విజయవంతం చేస్తున్నారని ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు సమ్మె కార్మికుల హక్కుని ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమములో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోరింకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథనిలింగయ్య వేల్పుల సురేష్ సర్వర్ రవీందర్లు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కవితల పోటీల్లో మండల వాసి కవితకు ప్రథమ స్థానం



**(మన ప్రజావాణి), మందమర్రి రూరల్:- ఏప్రిల్ 19:** తెలంగాణ సాహితీ అకాడమీ సౌజన్యంతో, జనగామ కవుల కళాకారుల ఐక్యవేదిక 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి నగదు బహుమతుల మినీ కవితల పోటీల్లో మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన యువ కవి కాపురపు రవి కుమార్(విరాగి) రచించిన కవితకు ప్రథమ స్థానం దక్కింది. ఆదివారం జనగామలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో నువ్వు - నేను వేరేట్లైతంరా అను శీర్షికన విరాగి రచించిన కవితకు ప్రథమ స్థానం లభించింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రముఖ యక్షగాన కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నమోజు బాలాచారి ప్రముఖ కవి, కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ స్మారక అవార్డు గ్రహీత వెల్లుల్లి రమాదేవి, కార్యక్రమా నిర్వాహకులు రవి కుమార్ (విరాగి) ని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కవిత పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన రవికుమార్ కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సన్నిహితులు, తోటి కవులు అభినందించారు.

# వటపల్లి మండలంలో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

- మంత్రి దామోదర్ రాజనరసింహ ఆశీస్సులతో



**మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 19:** వట్పల్లి మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల కు మరొక కీలక అడుగు పడింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ గారి ఆశీస్సులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సౌలభ్యం మెరుగుపడటంతో పాటు, గ్రామ అభివృద్ధికి కొత్త దిశలో ముందడుగు పడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు. మంత్రి దామోదర్ రాజనరసింహ గారి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగల జనాభా 10 నుండి 11 శాతం ఉంటుందని మందకృష్ణ మాదిగ గారు ఎప్పుడో చెప్పారు.

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మంతెన చందు మాదిగ.



**మంథని. మన ప్రజావాణి.** మంతని లో ఈరోజు మాదిగల జనాభా 10 శాతం నుండి 11 శాతం ఉంటుందని మహా జననేత మందకృష్ణ మాదిగ గారు ఎన్నడో చెప్పారని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మంతెన చందు మాదిగ అన్నారు కులగనన పూర్తిస్థాయిలో జరగలేదని అలా జరిగితే రెట్టింపు అవుతుందని అన్నారు కొంతమంది మేధావులు జాతికి ద్రోహం చేశారని అన్నారు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే సందర్భంలో మందకృష్ణ మాదిగ 11% వాటా మాదిగలకు కేటాయించాలని అన్నారు మందకృష్ణ నాయకత్వంలో మాదిగ జాతి మరింత శక్తి ఎదగాలని అన్నారు మందకృష్ణ మాదిగ గారు మన జనాభా నిష్పత్తి ప్రకారం 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలియజేసిన దానికి రేవంత్ రెడ్డి మోసం చేశాడని అన్నారు

# కేబుల్ ఆపరేటర్ అదృశ్యం



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజావాణి):** మండల కేంద్రమైన చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోపు శ్రీనివాస్ రెడ్డి స్థానికంగా డిసి కేబుల్ నెట్వర్క్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తాను అని ఇంట్లో చెప్పి వెళ్లిన ఆయన రాత్రి ఎంతకీ తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రాత్రంతా గ్రామంలోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, బంధువుల ఇళ్లలోనూ గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శ్రీనివాస్ రెడ్డి ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఆయన భార్య గోపు మని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిందాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి వెల్లడించారు.

# అనారోగ్యంతో మరణించిన హర్జ నాయక్ కుటుంబానికి చేయూత

- 50 కిలోల బియ్యం పంపిణీ చేసిన హనుమాన్ యూత్ అసోసియేషన్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 ప్రజావాణి :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు హర్జ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన యువజన సంఘం ప్రతినిధులు, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం సంఘం తరపున 50 కిలోల బియ్యాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు జాటోతు జామున, యాకుబ్, సునీత, తేజ, తన్వేష్, టేకుల స్వామి, అన్న రాజు, కోరే రమేష్, ఉప్పరి నిహాంత్, విక్రమ్,రమేష్, రజనీకాంత్, విద్యాసాగర్, శ్రీకాంత్, సంతోష్, రవికుమార్,స్వామి, యాకయ్య, కృష్ణ, రాజు, రమేష్, రాజు, రవి, లోహిత్, రవికుమార్,రుత్విక్, బన్నీ, కార్తీక్, మల్లయ్య, స్వామి, రాములు, కనుకయ్య, అశోక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



**రాయపోల్: 19 ఏప్రిల్ ( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు, మరియు, వివిధ గ్రామాల, పార్టీ కార్యకర్తలు, కలసి కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో , పార్టీ సీనియర్ నాయకులు, మరియు యూత్ నాయకులు ,కృష్ణారెడ్డి, యాదవ రెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్, కొంగరి దయాకర్, శశికాంత్, అనిల్ గౌడ్, స్వామి, కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

# మరో నాలుగు రోజుల్లో పోలింగ్- బంగాల్‌లో 7 లక్షల కొత్త ఓటర్లను యాడ్ చేసిన ఈసీ

**బంగాల్:** మరో నాలుగు రోజుల్లో పశ్చిమ బంగాల్‌లో తొలి దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు బంగా ల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఓట రు జాబితాలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సుమారు ఏడు లక్షల కొత్త ఓటర్లను చేర్చింది. అయితే, ఈ అదనపు ఓటర్ల వయసు, వారు పురుష లేదా మహిళా ఓటర్లా అనే విషయాన్ని సీఈసీ వెల్లడించకపోవడం గమనార్హం. అలాగే ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం అందిన ఫారం-6 దరఖాస్తుల సంఖ్యను గానీ, వాటిలో ఎన్ని తిరస్కరణకు గురయ్యా అనే విషయాన్నీ వెల్లడించలేదు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందే బంగాల్ ఓటరు జాబితాల్లో లక్షలాది మందిని చేర్చడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘంపై టీఎంసీ, ఇతర ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ కొత్త ఓటర్లలో సుమారు 3.22 లక్షల మంది మొదటి దశ పోలింగ్‌లో (ఏప్రిల్ 23న) ఓటు వేయనుండగా, మిగిలిన 3.88 లక్షల మంది ఓటర్లు రెండో దశ పోలింగ్‌లో (ఏప్రిల్ 29న) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సీనియర్



అధికారి ఒకరు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా మొత్తం గణాంకాలను విడుదల చేశామని పేర్కొన్నారు. వివరణాత్మక సమాచారాన్ని తర్వాత విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 6,82,51,008గా ఉందని, మరిన్ని పేర్లు చేరితే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.పోలీస్ ఉన్నతాధికారులతో సీఈసీ మీటింగ్‌రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ శనివారం సీనియర్ పోలీస్ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో హింసకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని అగర్వాల్ ప్రశ్నిం చారు. అలాగే తరచూ నేరాలకు పాల్పడేవారిని, ఎన్నికల సంబ ంధిత నేరాల చరిత్ర ఉన్నవారిని గుర్తించాలని ఆదేశించారు. పోలింగ్ రోజు అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఈసీ అగర్వాల్' 'శాంతిభద్రతల నిర్వహణలో ఎలా ంటి లోపం జరిగినా దానిని తీవ్రంగా పరిగ ణిస్తాం. బాధ్యత గల అధికారులు సస్పెన్షన్‌ను ఎదుర్కోవాల్సి రావచ్చు. ఎన్నికల రోజున ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమే, కఠినమైన చర్యలు తీసుకోవాలి. పోలింగ్ సమయంలో ఏ ప్రాంతంలోనైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి లేదా పేలుడు పదార్థాలు లభిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలి అలాంటి సందర్భాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్‌దే బాధ్యత. వెంటనే చర్యలు తీసుకోకపోతే అధికారులపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటుంది. " అని బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు. 152 స్థానాల్లో పోలింగ్‌బంగాల్‌లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుంది. 294 స్థానాలకుగానూ 152 నియోజకవర్గాల్లో తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి. కూచ్ బెహార్, అలీపుర్‌ద్వార్, జల్‌పాయ్‌గురి, డార్జిలింగ్, ఉత్తర దినాజ్‌పుర్, దక్షిణ దినాజ్‌పుర్, మాల్దా, ముర్షిదాబాద్, పురూలియా, బాంకురా, ఝార్‌గ్రామ్, పశ్చిమ మేదినీపుర్, పశ్చిమ బర్ధమాన్ జిల్లాలతో పాటు, బీర్భూమ్, నాదియా జిల్లాలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. టీఎంసీ వర్సెస్ బీజేపీఈ సారి బంగాల్ ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార టీఎంసీ, విపక్ష బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇప్పటికే హ్యాట్రిక్ కొట్టిన టీఎంసీ, నాలుగో సారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. గత ఎన్నికల్లో మిస్ అయిన బంగాల్‌ను ఈ సారి ఒడిసిపట్టాలని కమళం దళం ప్రణాళికలు రచిస్తూ దూసుకెళ్తోంది. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులు తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోం అమత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ప్రచారాన్ని హోరెత్తించారు. టీఎంసీ అగ్రనేతలు మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ తదితరులు వరుస సభలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.

# శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పొనుగోటి కి ఆహ్వానం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ ఏప్రిల్ 19 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో వెలసిన శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాలు ఈ నెల 21వ తేదీ మంగళవారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఆలయ ధర్మకర్తలు మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి విచ్చేసి దర్శించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య నగర్ కాలనీ అధ్యక్షునిగా కాసారం చంద్రశేఖర్ ఏకగ్రీవం....

**మేడిపల్లి ఏప్రిల్ 19( మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మల్లయ్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కాసారం చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మల్లయ్య నగర్ కాలనీ సంక్షేమ






సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీకి ఎన్నికలు జరిగాయి. మల్లయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసారం చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కాసారం చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీ వాసులు తనపై ఉంచిన నమ్మకానికి,తనపై చూపించే ఆదరాభిమానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక ముందు ముందు కూడా అందరి సహకారం ఇలాగే అందివ్వాలని కోరుకున్నారు. కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో పనిచేస్తానని,రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మల్లయ్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం ముఖ్యులు,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సభ్యుల సంఖ్య పెంచితే సాధారణ ప్రజలకు తక్షణ ప్రయోజనం ఏమిటి

- డిలిమిటేషన్.బిల్లుతీసుకురావడంలో అంత తొందరేమిటి
- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్


**జమ్మికుంట ఏప్రిల్ 19 (ప్రజావాణి):**దేశంలో పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం రైతు సంక్షోభం ధరల పెరుగుదల విద్యా-ఆరోగ్య రంగాల వంటి మౌలిక వసతులు పైన ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ (పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన) అంశాన్ని ముందుకు తెస్తున్న తీరు ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది. దేశానికి కావలసింది ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, కాని రాజకీయ లాభనష్టాల కోసం సీట్ల పునర్విభజన కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు ప్రస్తుతం పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఎంత చిత్తశుద్ధితో చర్చ జరుగుతోందో అర్థం చేసుకోవాలంటే, దేశ ప్రధాని స్వయంగా 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత బియ్యం పథకం అందిస్తున్నాంఅని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అంటే దేశంలో ఒకవైపు 80 కోట్ల మంది ప్రజలు ప్రభుత్వ సహాయంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంటే, మరోవైపు మాత్రం ఆర్థిక



అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ఇది మన దేశ ఆర్థిక విధానాల వైఫల్యానికి నిదర్శనం కాదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయిఇలాంటి సమయంలో డిలిమిటేషన్ బిల్లు తీసుకురావడంలో అంత తొందరేమిటి పార్లమెంటు సభ్యుల సంఖ్య పెంచితే సాధారణ ప్రజలకు తక్షణ ప్రయోజనం ఏమిటి రైతుకు కనీసమద్దతుధరపెరుగుతుందానిరుద్యోగ యువకులకు ఉద్యోగం వస్తుందా పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం, విద్య అందుతుందాఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కేవలం రాజకీయ లెక్కలతో ముందుకు రావడం ప్రజాస్వామ్యా దురదృష్టందేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు కావస్తున్నా ఇంకా కోట్లాది మంది ప్రజలు పేదరికంలోనే జీవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరత, పట్టణాల్లో నిరుద్యోగం, మధ్యతరగతి మీద పన్నుల భారం, రైతుల అప్పుల బాధ ఇలా నిత్యం పేద ప్రజలు తమ జీవితంలో కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయిఇలాంటి పరిస్థితులకు బాధ్యులు ఎవరుఅనే ప్రశ్నకు స్వతంత్ర దేశంలో ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్న ప్రశ్నగానే మిగిలి ఉందిఇంకొకవైపు దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని అనేక ఆర్థిక నివేదికలు సూచిస్తున్నాయి. దేశంలో అదాని మరియు అంబానీ వంటి పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల ఆస్తులు అమాంతం పెరుగుతుండగా సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోందికొద్ది మంది సంపదలో 2శాతం ప్రజా సంక్షేమానికి వినియోగించినా ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రులు ఉపాధి హామీ పథకాలు మరింత బలోపేతం చేయవచ్చుకాబట్టి మన దేశ పాలకులను ప్రజలు అడగాల్సిన ప్రశ్నలు పేదరిక నిర్మూలనకు మీ కార్యాచరణ ఏమిటి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం ఎక్కడ రైతు ఆదాయం రెట్టింపు హామీ ఏమైంది ప్రభుత్వ విద్య, వైద్యం ఎందుకుబలహీనపడుతున్నాయి ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు చర్యలు ఏవిప్రజల అసలు సమస్యలపై సమాధానం చెప్పకుండా రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకువచ్చే బిల్లులు అధికారాన్ని కాపాడుకునేందుకు చేసే రాజకీయాలకు మాత్రమే ఉపయోగపడతాయి ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలే మొదటి ప్రాధాన్యం కావాలిడిలిమిటేషన్ కంటే పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, విద్య, వైద్యం, ఆరోగ్యం, సమాన అవకాశాలే దేశానికి అత్యవసరం. అందుకోసం బుద్ధి జీవులుగా ప్రజల మౌలిక అవసరాల కోసం ఉద్యమిద్దాం

# ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్

**న్యూ ఢిల్లీ :**దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు ప్రమాదాలకు కేంద్రాలుగా మారకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాలనాపరమైన నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లోపాలు ప్రాణ నష్టాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యం గా జాతీయ రహదారులపై భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌పై పూర్తిగా నిషేధం విధిస్తూ కఠిన ఆదేశాలు ఇచ్చింది.అసలేం జరిగిందం టే?2025 నవంబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్ లోని ఫలోడి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను పరిశీలించిన



అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శ కాలను ప్రకటించింది. దేశంలో మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, మొత్తం రోడ్డు ప్రమాద మరణాల్లో దాదాపు 30 శాతం వాటిపైనే జరుగుతున్నాయని సుప్రీంకోర్టు గమనించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. నివారించగల కారణాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవడం రాష్ట్ర వ్యవస్థ వైఫల్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాకుండా, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది.మానవ ప్రాణాల రక్షణ కంటే ఆర్థిక లేదా పరిపాలనా పరిమితులు ముఖ్యమవ్వవని తేల్చిచెప్పింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ రహదారుల క్యారేజ్‌వే, పేవ్డ్ షోల్డర్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నిలపకూడదు. కేవలం ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ బేలు, లే-బైలు లేదా రహదారి పక్కన ఏర్పాటు చేసిన సదుపాయాల వద్ద మాత్రమే వాహనాలను నిలపాలి. ఈ నిబంధనల అమలుకు అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) వినియోగించాలి. రియల్‌టైమ్ అలర్ట్‌లు, ఏఐ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలు, ఈ- చలాన్ల ద్వారా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.జాతీయ రహదారుల రైట్ ఆఫ్ వే పరిధిలో కొత్తగా డాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలు నిర్మిం చడం తక్షణమే నిషేధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణా లను 60 రోజుల్లోపు తొలగించాలని జిల్లా కలెక్ట ర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేసిం ది. హైవే భద్రతా జోన్లలో ఎలాంటి కొత్త లైసె న్సులు లేదా ఎన్‌ఓసీలు ఇవ్వాలంటే ముందుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లేదా అనుమతి తప్పనిసరి. ఇప్పటికే జారీ చేసిన లైసెన్సులను 30 రోజుల్లోపు సమీక్షించాలని సూచించింది.

# బ్లాక్‌మెయిల్ చేస్తే సహించేది లేదు.. మమ్మల్ని ఒత్తిడికి గురిచేయలేరు



హర్మూజ్ జలసంధి ని మళ్లీ మూసివేస్తామని ఇరాన్ ప్రకటించడంపై డొనాల్డ్ ట్రంప్ ఘాటుగా స్పందించారు. జలసంధి అంశాన్ని తీసుకుని అమెరికాను బ్లాక్‌మెయిల్ చేయాలని ప్రయత్నించవద్దని స్పష్టంగా హెచ్చరించారు. వైట్‌హౌస్ ( లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ తరుణంలోనే ఇరాన్ పాలకులు జలసంధిని మళ్లీ మూసివేయాలనే చర్యలకు దిగుతున్నారని ట్రంప్ మండిపడ్డారు. గతంలోనూ ఇదేవిధంగా వ్యవహరించారని, అయితే అమెరికాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒత్తిడికి గురిచేయలేరని చెప్పారు. ఇదే సమయంలో ఇరాన్ శాంతి చర్చల విషయంలో మరో ప్రకటన చేసింది. అమెరికా ప్రతిపాదించిన కొత్త ఆఫర్లను పరిశీలిస్తున్నామని తెలిపింది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆ ప్రతిపాదనలను తమకు అందజేశారని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది.అయితే ఆ ప్రతిపాదనల వివరాలను మాత్రం బయటపెట్టలేదు. అమెరికా తన డిమాండ్లను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించుకోవాల్సిన అవసరం ఉందని ఇరాన్ సూచించింది. యుద్ధం పూర్తిగా ముగిసే వరకు హర్మూజ్ జలసంధి రాకపోకలపై పూర్తి నియంత్రణ కొనసాగిస్తామని కూడా ఇరాన్ స్పష్టం చేసింది.

# వేలంలో ఏకంగా రూ.9 కోట్లు పలికిన లైఫ్ జాకెట్

**లండన్:**ముద్రాలు, నదుల్లో నౌకలు, పడవల్లో ప్రయాణం చేసేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే నీటిలో మునగకుండా ఉండేందుకు లైఫ్ జాకెట్ లు ధరిస్తుంటారు. అవి అంత ఖరీదైనవి ఏమీ కావు. మహా అయితే రూ.500 నుంచి రూ.1000 మధ్య ధర ఉంటుంది. కానీ ఓ లైఫ్ జాకెట్ మాత్రం ఏకంగా రూ.9 కోట్ల (=ం.9 ఎతీశీతీవ) ధర పలికింది. అంత ధర దేనికి..? దాని ప్రత్యేకత ఏమిటి..? అనుకుంటున్నారా..? అది 1912లో జరిగిన 'టైటానిక్ ' విషాదానికి సంబంధిం చినదట. ఆ ప్రమాదం నుంచి ఓ మహిళ ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ లైఫ్ జాకెట్ తోడ్పడిందట.సముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌకకు సంబంధించిన వస్తువులకు ప్రపంచవ్యాప్తంగా ఎంతటి క్రేజ్ ఉందో ఈ వేలం ద్వారా మరోసారి నిరూపితమైంది. నాటి ప్రమాదం నుంచి ఓ ప్రయాణికురాలి ప్రాణాలను కాపాడిన లైఫ్ జాకెట్ తాజాగా లండన్‌లో జరిగిన వేలంలో రికార్డు ధరకు అమ్ముడుపోయింది. ఫీజులతో కలిపి ఏకంగా రూ.9 కోట్లకు ఓ అజ్ఞాత వ్యక్తి దాన్ని సొంతం చేసుకున్నారు. ఇంగ్లండ్‌లోని హెన్రీ ఆల్డ్రిడ్జ్ అండ్ సన్ సంస్థ నిర్వహించిన వేలంలో ఈ చారిత్రక లైఫ్ జాకెట్ 6,70,000 పౌండ్ల (మన కరెన్సీలో సుమారు రూ.7.50 కోట్లు) ధర పలికింది. ఫీజులు, ఇతర ఛార్జీలతో కలిపి దాని ధర రూ.9 కోట్లకు చేరింది.

# హోర్ముజ్‌లో వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు, ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారు

**టెహ్రాన్:** హోర్ముజ్ జలసంధిని దాటేందుకు శనివారం ప్రయత్నించిన రెండు భారతీయ ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ సందర్భంగా ఒక భారతీయ ట్యాంకర్ కెప్టెన్ ఇరాన్ నేవీతో జరిపిన సంభాషణ ఆడియో క్లిప్ వెలుగులోకి వచ్చింది. 'హోర్ముజ్‌లో వెళ్లేందుకు మీరు అనుమతి ఇచ్చారు, ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారు' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'సన్మార్ హెరాల్డ్' అనే ట్యాంకర్ కెప్టెన్ ఇరాన్ నేవీతో ఇలా మాట్లాడారు. 'సెపా నేవీ! సెపా నేవీ! ఇది 'సన్మార్ హెరాల్డ్' అనే మోటార్ ట్యాంకర్. వెళ్ళడానికి మీరు నాకు అనుమతి ఇచ్చారు. మీ జాబితాలో నా పేరు రెండవది.



మీరు నాకు వెళ్ళడానికి అనుమతి ఇచ్చారు. మీరు ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారు. నన్ను వెనక్కి తిరగనివ్వండి' అని ఆయన అన్నారు.కాగా, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) సిబ్బంది కాల్పులు జరుపడంతో భారత్‌కు చెందిన ఆ రెండు ట్యాంకర్లు శనివారం తమ మార్గాన్ని మార్చుకున్నాయి. ఇందులో ఒకటైన సూపర్ ట్యాంకర్ సుమారు 20 లక్షల బ్యారెళ్ల ఇరాకీ చమురును తీసుకువెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండు నౌకలను పశ్చిమం వైపు మళ్లిస్తున్న సమయంలో ఐఆర్జీజీసీ గన్‌బోట్లు కాల్పులు జరిపినట్లు ఆడియో ఇంటర్‌సెప్ట్‌లు సూచించాయి. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు హోర్ముజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలకు ఐఆర్జీసీ శనివారం హెచ్చరిక జారీ చేసింది. 'ఓడలన్నిటికీ గమనిక, చర్చలలో అమెరికా ప్రభుత్వం తన నిబద్ధతను నెరవేర్చడంలో విఫలమైనందున, హోర్ముజ్ జలసంధిని మరోసారి పూర్తిగా మూసివేస్తున్నాం. ఏ రకమైన లేదా ఏ దేశానికి చెందిన ఓడ కూడా హోర్ముజ్ జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతించబోం' అని ఇరాన్ పేర్కొంది.

## చెన్నైతో మ్యాచ్‌లో అరుదైన 'చెత్త' రికార్డులో చేరిన ఇషాన్ కిషన్!

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెన్నునొప్పి కారణంగా ఈ ఐపీఎల్ సీజన్‌కు దూరమైన విషయం తెలిసిందే. గత ఏడాది కాలంగా గాయంతో బాధపడుతున్న కమిన్స్, యాషెస్ సిరీస్ తో పాటు టీ20 ప్రపంచకప్ కూడా ఆడలేదు. దీంతో ఈ సీజన్ ఆరంభంలోనే సన్‌రైజర్స్ యాజమాన్యం నాయకత్వ బాధ్యతలను యువ వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు అప్పగించింది. ప్రపంచకప్‌లో భారత జట్టు తరపున అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్న జార్ఖండ్ ఆటగాడు ఇషాన్.. కమిన్స్ లాంటి దిగ్గజ ఆటగాడి స్థానాన్ని భర్తీ చేసే అతి పెద్ద బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. అనుభవలేమి ఉన్నప్పటికీ బలమైన జట్టును ముందుండి నడిపించే ప్రయత్నం చేస్తున్నాడు.

ప్రపంచకప్‌లో భారత జట్టు తరపున అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్న జార్ఖండ్ ఆటగాడు ఇషాన్.. కమిన్స్ లాంటి దిగ్గజ ఆటగాడి స్థానాన్ని భర్తీ చేసే అతి పెద్ద బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. అనుభవలేమి ఉన్నప్పటికీ బలమైన జట్టును ముందుండి నడిపించే ప్రయత్నం చేస్తున్నాడు.

కెప్టెన్‌గా జట్టును బాగానే నడిపిస్తున్నప్పటికీ, ఇషాన్ కిషన్‌ను అదృష్టం ఏమాత్రం వరించడం లేదు. తాజా సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌లలోనూ అతనికి టాస్ కలిసిరాలేదు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న ఆరో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోవడంతో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక కెప్టెన్‌గా తన తొలి 6 మ్యాచ్‌లలో వరుసగా 6సార్లు టాస్ ఓడిపోయిన ఏకైక నాయకుడిగా ఇషాన్ కిషన్ నిలిచాడు. నాణేన్ని గాల్లోకి ఎగరేసిన ప్రతిసారీ ఫలితం ప్రత్యర్థి కెప్టెన్లకే అనుకూలంగా రావడం గమనార్హం.కెప్టెన్‌గా జట్టును బాగానే నడిపిస్తున్నప్పటికీ, ఇషాన్ కిషన్‌ను అదృష్టం



ఏమాత్రం వరించడం లేదు. తాజా సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌లలోనూ అతనికి టాస్ కలిసిరాలేదు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న ఆరో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోవడంతో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక కెప్టెన్‌గా తన తొలి 6 మ్యాచ్‌లలో వరుసగా 6సార్లు టాస్ ఓడిపోయిన ఏకైక నాయకుడిగా ఇషాన్ కిషన్ నిలిచాడు. నాణేన్ని గాల్లోకి ఎగరేసిన ప్రతిసారీ ఫలితం ప్రత్యర్థి కెప్టెన్లకే అనుకూలంగా రావడం గమనార్హం.కొత్త కెప్టెన్ నేతృత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో మిశ్రమ ఫలితాలను చవిచూస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారీ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా ఆడినప్పటికీ, ప్రత్యర్థి కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ పై ఘన విజయం సాధించి తిరిగి పుంజుకుంది. హైదరాబాద్.

కొత్త కెప్టెన్ నేతృత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో మిశ్రమ ఫలితాలను చవిచూస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారీ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా ఆడినప్పటికీ, ప్రత్యర్థి కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ పై ఘన విజయం సాధించి తిరిగి పుంజుకుంది. హైదరాబాద్.

తదుపరి మ్యాచ్ లలో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో వరుసగా ఓడిపోయి తడబడింది. అయితే ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పై ఏకపక్ష విజయం సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. చెన్నైతో మ్యాచ్‌కు ముందు వరకు ఇషాన్ నాయకత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 విజయాలు, 3 అపజయాలతో నిలిచింది. టాస్ పదే పదే ఓడిపోతున్నా కెప్టెన్‌గా అతని వ్యూహాలు బాగానే ఉన్నాయని క్రీడా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.

తదుపరి మ్యాచ్ లలో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో వరుసగా ఓడిపోయి తడబడింది. అయితే ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పై ఏకపక్ష విజయం సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. చెన్నైతో మ్యాచ్‌కు ముందు వరకు ఇషాన్ నాయకత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 విజయాలు, 3 అపజయాలతో నిలిచింది. టాస్ పదే పదే ఓడిపోతున్నా కెప్టెన్‌గా అతని వ్యూహాలు బాగానే ఉన్నాయని క్రీడా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు

## ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర.. ట్రావిస్ హెడ్ రికార్డును బద్దలు కొట్టిన ఆర్సీబీ స్టార్..!

ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 17 బంతుల్లో 26 పరుగులు చేసిన టిమ్ డేవిడ్ తన ఐపీఎల్ కెరీర్ లో 1000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. కేవలం 560 బంతుల్లోనే ఈ ఘనత సాధించడం ద్వారా తన దేశానికే చెందిన స్టార్ ఆటగాడు ట్రావిస్ హెడ్ రికార్డును అతడు అధిగమించాడు. ట్రావిస్ హెడ్ ఈ రికార్డును చేరుకోవడానికి 575 బంతులు తీసుకున్నాడు. అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ ఇప్పటికీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తన విధ్వంసకర బ్యాటింగ్ శైలితో బౌలర్లకు చుక్కలు చూపించే రస్సెల్.. కేవలం 545 బంతుల్లోనే 1000 పరుగుల మార్కును అందుకున్నాడు. ఆర్సీబీ కే చెందిన మరో ఆటగాడు ఫిల్ సాల్ట్ కూడా 575 బంతుల్లో 1000 పరుగులు చేసి ఈ ఎలైట్ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్‌లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన ఆటగాళ్లు:

545 బంతులు -- ఆండ్రీ రస్సెల్
560 బంతులు -- టిమ్ డేవిడ్
575 బంతులు -- ట్రావిస్ హెడ్
575 బంతులు -- ఫిల్ సాల్ట్
594 బంతులు -- హెన్రిచ్ క్లాసెన్
604 బంతులు -- వీరేంద్ర సెహ్వాగ్



నిరాశపరిచిన ఆర్సీబీ బ్యాటర్లు.. ఢిల్లీ కట్టుదిట్టమైన బౌలింగ్ఐపీఎల్ రెండు వేల ఇరవై ఆరు సీజన్‌లో అద్భుతమైన ఫామ్ లో ఉన్న డేవిడ్, ఆర్సీబీకి చివర్లో కీలకమైన పరుగులు అందిస్తున్నాడు. అయితే, ఢిల్లీ పై మాత్రం అతడు భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. మొదటి పది బంతుల్లో ఇరవై రెండు పరుగులు చేసి ఊపు మీద కనిపించినా, ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మోసపోయాడు. బంతిని అంచనా వేయడంలో విఫలమై నటరాజన్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరోవైపు బెంగళూరు బ్యాటర్లు కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. విరాట్ కోహ్లీ త్వరగానే అవుట్ కాగా, ఓపెనర్ ఫిల్ సాల్ట్ అరవై మూడు పరుగులతో మెరుపులు మెరిపించాడు. కానీ, మిడిలార్డర్ వైఫల్యంతో ఆర్సీబీ నిర్ణీత ఇరవై ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి నూట డెబ్బై ఐదు పరుగులు మాత్రమే చేయగలిగింది. మిడిల్ ఓవర్లలో స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ పొదుపుగా బౌలింగ్ చేసి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, డెత్ ఓవర్లలో పేస ఎంగిడి ఆర్సీబీని అద్భుతంగా కట్టడి చేశాడు.

## ఐపీఎల్ 2026తో ఈ ముగ్గురు టీమిండియా ఆటగాళ్ల కెరీర్ క్లోజ్..

: క్రికెట్ పండుగ ఐపీఎల్ లో పోటీ ఎప్పుడూ తీవ్రంగానే ఉంటుంది. ఇక్కడ ప్రతిభ చూపిస్తేనే మనుగడ సాధ్యమవుతుంది. కానీ, గత కొంతకాలంగా పేలవమైన ఆటతీరు కనబరుస్తూ, తుది జట్టులో కనీస చోటు దక్కించుకోలేకపోతున్న ముగ్గురు భారత క్రికెటర్ల ఐపీఎల్ ప్రయాణం ఈ 2026 సీజన్ తర్వాత దాదాపు ముగిసినట్లేనని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..1. మనీష్ పాండే: భారత మిడిలార్డర్ బ్యాటర్ మనీష్ పాండే ఐపీఎల్ కెరీర్ దాదాపు ముగింపు దశకు చేరుకుందనే చెప్పాలి. 2026 సీజన్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ ఇతడిని 75 లక్షల రూపాయలకు అట్టిపెట్టుకున్నప్పటికీ, తుది జట్టులో కనీసం ఆడే అవకాశం కల్పించడం లేదు. 36 ఏళ్ల ఈ వెటరన్ ఆటగాడు తన మునుపటి ఫామ్ కోల్పోవడమే ఇందుకు ప్రధాన కారణం అని స్పష్టమవుతోంది. వచ్చే సీజన్ నాటికి అతనికి 37 ఏళ్లు వస్తాయి. కుర్రాళ్ల రాకతో 2027 వేలంలో ఏ జట్టు కూడా ఇతని వైపు చూసే అవకాశం లేదు. ఇప్పటివరకు తన కెరీర్లో 174 మ్యాచ్‌లు ఆడిన పాండే, 29.42 సగటుతో 3942 పరుగులు మాత్రమే సాధించాడు. ఇందులో అతడి అత్యధిక స్కోరు 114 పరుగులు కాగా, 1 శతకం మరియు 22 అర్ధ శతకాలు ఉన్నాయి.2. ఇషాంత్ శర్మ: భారత



జట్టు వెటరన్ ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మను ప్రస్తుత సీజన్ కోసం గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ 75 లక్షల రూపాయలకు రిటైన్ చేసుకుంది. కానీ, ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో కూడా అతనికి మైదానంలోకి దిగే అవకాశం రాలేదు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ వంటి పేసర్లతో గుజరాత్ బరిలోకి దిగుతుండటంతో, 37 ఏళ్ల ఇషాంత్ సేవలు ఆ జట్టుకు ఇక అవసరం లేదని తేలిపోయింది. వచ్చే ఏడాదికి 38 ఏళ్లు దాటే ఈ సీనియర్ బౌలర్‌ను కొనుగోలు చేసేందుకు రాబోయే వేలంలో ఎవరూ ఆసక్తి చూపించరు. తన సుదీర్ఘ కెరీర్‌లో 117 మ్యాచ్‌లు ఆడిన ఇషాంత్, కేవలం 96 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.3. అజింక్య రహానే: పేలవమైన ఆటతీరుతో ఇప్పటికే జాతీయ జట్టుకు దూరమైన క్లాసిక్ బ్యాటర్ అజింక్య రహానే, ఇప్పుడు తన ఐపీఎల్ ప్రయాణాన్ని కూడా కష్టాల్లో పడేసుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 1.5 కోట్ల రూపాయల భారీ ధరకు ఇతడిని అట్టిపెట్టుకుంది. 2025 సీజన్ నుండి కోల్‌కతా జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ, బ్యాటర్‌గా మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. ఈ 2026 సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన రహానే.. వరుసగా 67, 8, 8లి, 41, 28, 0 పరుగులతో 30.40 సగటుతో కేవలం 152 పరుగులు మాత్రమే చేశాడు. రాబోయే వేలంలో ఈ పేలవ ప్రదర్శన ఆధారంగా అతన్ని ఏ జట్టూ తీసుకునే సాహసం చేయదు. తన కెరీర్‌లో మొత్తంగా 204 మ్యాచ్‌లు ఆడిన రహానే 30.49 సగటుతో 5184 పరుగులు సాధించాడు. అతడి అత్యధిక స్కోరు 105 పరుగులు కాగా, 2 శతకాలు, 34 అర్ధ శతకాలు నమోదు చేశాడు.

## మారిన రూల్స్.. పాన్ కార్డ్ లేకుంటే ఈ పనులేవీ కావు

దేశంలో ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తూ ఆదాయపు పన్ను శాఖ కీలక మార్గదర్శకాలను అమలు చేస్తోంది. ఒకప్పుడు కేవలం పన్ను చెల్లింపుదారులకు మాత్రమే సంబంధించిన పాన్ కార్డు, ఇప్పుడు ప్రతి సాధారణ పౌరుడి ఆర్థిక జీవితంలో తప్పనిసరి పత్రంగా మారింది. బ్యాంకింగ్ నుంచి పెట్టుబడులు, ఆస్తుల కొనుగోలు వరకు ప్రతి ముఖ్యమైన లావాదేవీలో పాన్ కార్డు కీలక పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్ట పరిమితిని మించిన లావాదేవీలకు పాన్ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ద్విచక్ర వాహనాలు మినహా, కార్లు లేదా వాణిజ్య వాహనాల కొనుగోలు, విక్రయం వంటి లావాదేవీల్లో పాన్ అవసరం అవుతుంది. అలాగే ప్రాథమిక సేవింగ్స్ ఖాతా తప్ప ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడానికి డీమ్యాట్ ఖాతా ప్రారంభించడం కూడా పాన్ లేకుండా సాధ్యం కాదు.

ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్ట పరిమితిని మించిన లావాదేవీలకు పాన్ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ద్విచక్ర వాహనాలు మినహా, కార్లు లేదా వాణిజ్య వాహనాల కొనుగోలు, విక్రయం వంటి లావాదేవీల్లో పాన్ అవసరం అవుతుంది. అలాగే ప్రాథమిక సేవింగ్స్ ఖాతా తప్ప ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడానికి డీమ్యాట్ ఖాతా ప్రారంభించడం కూడా పాన్ లేకుండా సాధ్యం కాదు.ఇక విలాసవంతమైన జీవనశైలికి సంబంధించిన ఖర్చులపై కూడా ఈ నియమాలు వర్తిస్తున్నాయి. ఒకే బిల్లో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని హోటల్ లేదా రెస్టారెంట్‌లో నగదు రూపంలో చెల్లించినా, లేదా విదేశీ ప్రయాణం కోసం అంతకంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీ కొనుగోలు చేసినా పాన్ వివరాలు ఇవ్వాలి. అదనంగా, మ్యూచువల్ ఫండ్లు, డిబెంచర్లు లేదా బాండ్లలో రూ.50,000 కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు కూడా పాన్ తప్పనిసరి అవుతుంది.ఇక విలాసవంతమైన జీవనశైలికి సంబంధించిన ఖర్చులపై కూడా ఈ



నియమాలు వర్తిస్తున్నాయి. ఒకే బిల్లో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని హోటల్ లేదా రెస్టారెంట్‌లో నగదు రూపంలో చెల్లించినా, లేదా విదేశీ ప్రయాణం కోసం అంతకంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీ కొనుగోలు చేసినా పాన్ వివరాలు ఇవ్వాలి. అదనంగా, మ్యూచువల్ ఫండ్లు, డిబెంచర్లు లేదా బాండ్లలో రూ.50,000 కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు కూడా పాన్ తప్పనిసరి అవుతుంది.బ్యాంకింగ్ లావాదేవీల్లో కూడా ఈ నిబంధనలు మరింత స్పష్టంగా అమలవుతున్నాయి. ఒకే రోజులో రూ.50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయడం, అదే మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్ జారీ చేయడం, లేదా సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం చెల్లించడం వంటి సందర్భాల్లో పాన్ వివరాలు తప్పనిసరి. అంతేకాకుండా, డిజిటల్ వాలెట్లలో సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ ఖర్చు చేసినా పాన్ అవసరం ఉంటుంది.

బ్యాంకింగ్ లావాదేవీల్లో కూడా ఈ నిబంధనలు మరింత స్పష్టంగా అమలవుతున్నాయి. ఒకే రోజులో రూ.50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయడం, అదే మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్ జారీ చేయడం, లేదా సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం చెల్లించడం వంటి సందర్భాల్లో పాన్ వివరాలు తప్పనిసరి. అంతేకాకుండా, డిజిటల్ వాలెట్లలో సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ ఖర్చు చేసినా పాన్ అవసరం ఉంటుంది.భూమి లేదా ఇల్లు కొనుగోలు వంటి భారీ లావాదేవీల్లో కూడా పాన్ పాత్ర అత్యంత కీలకం. రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి కొనుగోలు లేదా విక్రయం, లేదా రూ.1 లక్ష కంటే ఎక్కువ విలువైన అన్‌లిస్టెడ్ షేర్ల కొనుగోలు వంటి సందర్భాల్లో పాన్ కార్డు లేకుండా ప్రక్రియ పూర్తికాదు. నిపుణులు చెబుతున్నదాని ప్రకారం, పాన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ప్రతి ఆర్థిక లావాదేవీని ట్రాక్ చేసే ప్రధాన సాధనం. సరైన అవగాహన లేకుండా పెద్ద మొత్తాల్లో నగదు లావాదేవీలు డి నోటీసులు రావచ్చు. అందుకే, ప్రతి భూమి లేదా ఇల్లు కొనుగోలు వంటి భారీ లావాదేవీల్లో కూడా పాన్ పాత్ర అత్యంత కీలకం. రూ.1 విలువైన అన్‌లిస్టెడ్ షేర్ల కొనుగోలు వంటి సందర్భాల్లో పాన్ కార్డు చెబుతున్నదాని ప్రకారం, పాన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ప్రతి ఆర్థిక లావాదేవీని ట్రాక్ చేసే ప్రధాన సాధనం. సరైన అవగాహన లేకుండా పెద్ద మొత్తాల్లో నగదు లావాదేవీలు చేయడం వల్ల, తరువాత పన్ను శాఖ నుండి నోటీసులు రావచ్చు. అందుకే, ప్రతి పౌరుడు తన పాన్ కార్డు యాక్టివ్‌గా ఉందో లేదో, అలాగే ఆధార్‌తో లింక్ అయిందో లేదో నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు.

## గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?

చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటీరియల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామ ంది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్సూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ





చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్సూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్సూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.

## అక్షయ తృతీయ.. బంగారం, వెండి ధరలు తగ్గాయా? పెరిగాయా?

బంగారం ధరలకు యుద్ధం సెగ గట్టిగానే తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నిలకడగా ఉన్న ధరలు భవిష్యత్తులో తీవ్ర ఊగిసలాట భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వృద్ధిలో మందగమనం, మారుతున్న ద్రవ్య విధాన అంచనాల నేపథ్యంలో 2026లో బులియన్ మార్కెట్లో అస్థిరంగానే ఉన్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఏప్రిల్ 19వ తేదీన ఆదివారం సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ వేడుకల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు స్వల్ప మార్పులకు లోనయ్యాయి. అక్షయ తృతీయ కారణంగా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతాయి. ఈ రోజు బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతుంటారు. అందుకే ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇక మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. మరి ఆదివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి దండవచ్చు.అదనపు ఛార్జీలు: పైన పేర్కొన్న ధరలు బులియన్ మార్కెట్ ధరలు మాత్రమే. మీరు నగలు కొనుగోలు చేసేటప్పుడు వీటికి +తూ (3%), మేకింగ్ ఛార్జీలు (తరుగు)



అదనంగా ఉంటాయని గుర్తుంచుకోండి. ధరల మార్పు: అంతర్జాతీయ పరిణామాలు, రలు ఎలా ఉన్నాయో చూద్దాం..అక్షయ తృతీయ ప్రభావం: పండుగ సీజన్ కావడంతో నగల దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. డిమాండ్‌కు అనుగుణంగా ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు ఉండవచ్చు.అదనపు ఛార్జీలు: పైన పేర్కొన్న ధరలు బులియన్ మార్కెట్ ధరలు మాత్రమే. మీరు నగలు కొనుగోలు చేసేటప్పుడు వీటికి +తూ (3%), మేకింగ్ ఛార్జీలు (తరుగు) అదనంగా ఉంటాయని గుర్తుంచుకోండి. ధరల మార్పు: అంతర్జాతీయ పరిణామాలు, డాలర్ విలువపై ఆధారపడి ధరలు రోజులో ఎప్పుడైనా మారవచ్చు. కొనుగోలు చేసే ముందు స్థానిక జ్యువెలరీ షాపులో ఒకసారి సరిచూసుకోవడం మంచిది.



## తిమ్మరాజుపల్లి టీవీ' రివ్యూ.. కిరణ్ అబ్బవరం నిర్మాతగా మాయ చేసాడుగా..!

కథ:తిమ్మరాజుపల్లి అనే ఒక మారుమూల గ్రామంలో జరిగే కథ ఇది. 90వ దశకంలో ఆ ఊరికి ప్రతీ జాతరకు ఓ టీవీని అద్దెకు తీసుకొచ్చి సినిమాలు చూపిస్తుంటాడు సతీష్ (సాయితేజ్). అలాంటిది ఆ ఊరికి మొదటిసారి టీవీ కొని తీసుకొస్తాడు రాజప్ప (ప్రదీప్ కొట్టే). అతడి చెల్లి శారద (వేదా జలంధర్)ను సతీష్ ప్రేమిస్తుంటాడు. కానీ అది రాజప్పకు నచ్చదు. అదే సమయంలో ఆ టీవీ చుట్టూ ఊరి జనాల భావోద్వేగాలు, వారి జీవితాలు ఎలా ముడిపడి ఉన్నాయి అనేది ప్రధానాంశం. ఊళ్లో అందరూ ఆ టీవీ దగ్గరే చేరి వినోదాన్ని పొందుతున్న సమయంలో, అనూహ్యంగా ఆ టీవీ విషయంలో ఒక పెద్ద గొడవ జరుగుతుంది. అసలు ఆ టీవీ వల్ల వచ్చిన సమస్య ఏంటి? ఆ గొడవకు కారణం ఎవరు? ఈ క్రమంలో ఆ ఊరి ప్రజల మధ్య ఎలాంటి ఎమోషనల్ సంఘటనలు చోటు చేసుకున్నాయి, ఆ సమస్యను ఎలా పరిష్కరించారు అనేదే ఈ చిత్ర కథ.

కథనం:దర్శకుడు వి. మునిరాజు ఎంచుకున్న పాయింట్ చాలా చిన్నదైనా, దాని చుట్టూ అల్లిన డ్రామా ప్రేక్షకులను 90ల నాటి నాస్టాల్జియాలోకి తీసుకెళ్తుంది. అయితే సినిమా ప్రారంభం చాలా నెమ్మదిగా సాగుతుంది. మొదటి భాగం మొత్తం పాత్రల పరిచయం, చిత్తూరు గ్రామీణ వాతావరణం, అక్కడి ప్రజల అమాయకత్వం, వారి మధ్య ఉండే పట్టింపులు, చిన్న చిన్న తగాదాలు, లవ్ ట్రాకులతోనే నిండిపోతుంది. ప్రధాన కథలోకి వెళ్లడానికి చాలా సమయం తీసుకోవడం వల్ల ఫస్ట్ హాఫ్ కాస్త సాగదీసినట్లు అనిపిస్తుంది. బలమైన సంఘర్షణ లేకపోవడం వల్ల కథనం కాస్త మెల్లగా సాగుతున్న భావన ప్రేక్షకుడికి కలుగుతుంది. కానీ పల్లెటూరి ఎమోషన్స్ అయితే ఎక్కడా మిస్ చేయలేదు దర్శకుడు మునిరాజ్. ఇంటర్వెల్ నుంచి కథనం మారిపోయింది.. ద్వితీయార్థంలో సినిమా అసలు వేగం పుంజుకుంటుంది. టీవీ చుట్టూ జరిగే మిస్టరీ, ఆ తప్పు ఎవరు చేశారు అనే కోణంలో సాగే కథనం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. పల్లెటూరి వాతావరణంలో ఒక చిన్న సమస్య ఎంత పెద్ద ఎమోషనల్ డ్రామాకు దారి తీస్తుందో దర్శకుడు చాలా సహజంగా చూపించాడు. సెకండ్ హాఫ్‌లో దర్శకుడు రాసుకున్న స్క్రీన్ ప్లే గ్రిప్పింగ్‌గా సాగుతుంది. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ సన్నివేశాలు, అన్ని లాజికల్ పాయింట్స్ ను టచ్ చేస్తూ ఇచ్చిన ముగింపు కథనానికి పెద్ద బలాన్నిచ్చాయి. ఫస్ట్ హాఫ్‌లోని లోపాలను సెకండ్ హాఫ్ చాలా వరకు కవర్ చేసిందని చెప్పాలి. ఓవరాల్‌గా ఎమోషన్స్, ట్విస్టులతో సినిమా బాగానే ముందుకెళ్లింది.నటీనటులు:ఈ సినిమాలో దాదాపు అందరూ కొత్తవారే అయినా ఎక్కడా ఆ ఫీలింగ్ రానివ్వలేదు. హీరోగా సాయి తేజ్, హీరోయిన్‌గా వేద జలంధర్ తమ పరిధి మేరకు చాలా బాగా నటించారు. సాయి తేజ్ పల్లెటూరి యువకుడిగా, ఎమోషనల్ సీన్స్‌లో సహజంగా కనిపించాడు. ప్రదీప్ కొట్టే, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. నటీనటులందరూ చిత్తూరు యాసలో అద్భుతంగా నటించకుండా తమ పరిధిలో అద్భుతంగా చేశారు.టెక్నికల్ టీం:టెక్నికల్‌గా ఈ సినిమాకు పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా కళ్లకు కట్టింది. అక్షయ్ రామ్ కెమెరా పనితనం సినిమా మూడ్‌కు తగ్గట్టుగా చాలా నేచురల్‌గా ఉంది. కిరణ్ అబ్బవరం లాంటి హీరో నిర్మాతగా మారి తన ప్రొడక్షన్‌లో ఇలాంటి ఒక ప్రయోగాత్మక రూరల్ డ్రామాను ఎంచుకోవడం అభినందించదగ్గ విషయం. ఖర్చు తక్కువే అయినా మేకింగ్ క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. మునిరాజు దర్శకత్వం కూడా మెప్పించింది.



## వరుస ఫ్లాపులు.. అయినా తగ్గని క్రేజ్.

అందం అభినయం ఉన్న అదృష్టం లేని భామలు టాలీవుడ్ లో చాలా మంది ఉన్నారు. ఆ లిస్ట్ లో మొదటి వారసులో ఉంటుంది నిధి అగర్వాల్. ఈ అందాల భామ బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమా నాగ చైతన్యతో చేసింది.

తెలుగులో వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ బ్యూటీ. నటనతోనే కాదు గ్లామర్ పరంగానూ మెప్పించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న నిధి అగర్వాల్ కు హిట్స్ మాత్రం అంతగా పడలేదు.

తెలుగులో వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ బ్యూటీ. నటనతోనే కాదు గ్లామర్ పరంగానూ మెప్పించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న నిధి అగర్వాల్ కు హిట్స్ మాత్రం అంతగా పడలేదు.ప్రస్తుతం ఈ అమ్మడు వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మొన్నటివరకు టాలీవుడ్ సినిమాలో మెరిసిన ఈ భామ. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. ఇటీవలే రెండు పాన్ ఇండియా సినిమాలు చేసింది ఈ అందాల భామ. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మొన్నటివరకు టాలీవుడ్ సినిమాలో మెరిసిన ఈ భామ. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. ఇటీవలే రెండు పాన్ ఇండియా సినిమాలు చేసింది ఈ అందాల భామ. ఇటీవలే ఈ ముద్దుగుమ్మ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా నిరాశపరిచింది. అలాగే ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా చేసింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

ఇటీవలే ఈ ముద్దుగుమ్మ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా నిరాశపరిచింది. అలాగే ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా చేసింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ బ్యూటీ మాస్ రాజా రవితేజ కొత్త సినిమాలో ఎంపికైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇరుముడి సినిమా తర్వాత గోపిచంద్ మలినేనితో ఓ సినిమా చేస్తున్నారు రవితేజ. ఆ సినిమా కోసం నిధి అగర్వాల్ పేరును పరిశీలిస్తున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ బ్యూటీ మాస్ రాజా రవితేజ కొత్త సినిమాలో ఎంపికైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇరుముడి సినిమా తర్వాత గోపిచంద్ మలినేనితో ఓ సినిమా చేస్తున్నారు రవితేజ. ఆ సినిమా కోసం నిధి అగర్వాల్ పేరును పరిశీలిస్తున్నట్టు టాక్ వినిపిస్తుంది.



## స్టార్ హీరో ఇంటికి కోడలిగా క్రేజీ హీరోయిన్.

కళ్యాణి ప్రియదర్శన్.. ఈ ముద్దుగుమ్మ అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా నిరాశపరిచింది కానీ.. కళ్యాణి తన నటనతో, అందంతో ఆకట్టుకుంది. ఈ అమ్మడి నటనకు మంచి మార్కులు పడ్డాయి. హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది. చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది. చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. తెలుగులో మంచి అవకాశం వస్తే చేయడానికి రెడీగా ఉంది. తెలుగులో కళ్యాణి సినిమా చేసి దాదాపు 6 ఏళ్లు అవుతుంది. సినిమా ఇండస్ట్రీలో 8 ఏళ్లుగా యాక్టివ్ గా ఉంది కళ్యాణి ప్రియదర్శన్. ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. తెలుగులో మంచి అవకాశం వస్తే చేయడానికి రెడీగా ఉంది.

తెలుగులో కళ్యాణి సినిమా చేసి దాదాపు 6 ఏళ్లు అవుతుంది. సినిమా ఇండస్ట్రీలో 8 ఏళ్లుగా ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి - ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి - ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. యాక్టివ్ గా ఉంది కళ్యాణి ప్రియదర్శన్.ఇదిలా ఉంటే కళ్యాణి ప్రియదర్శన్, హీరో మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ తో ప్రేమలో ఉంది అంటూ వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఇద్దరూ కలిసి కొన్ని సినిమాల్లో నటించారు. దాంతో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకుంటారని వార్తలు పుట్టుకొచ్చాయి. ఇదిలా ఉంటే కళ్యాణి ప్రియదర్శన్, హీరో మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ తో ప్రేమలో ఉంది అంటూ వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఇద్దరూ కలిసి కొన్ని సినిమాల్లో నటించారు. దాంతో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకుంటారని వార్తలు పుట్టుకొచ్చాయి. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి - ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి - ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా షూరు



ఇండియన్ సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లేందుకు తనదైన ముందడుగు వేశారు హీరో విజయ్ దేవరకొండ. హాయ్ నాన్న ఫేమ్ డైరెక్టర్ శౌర్యువ్ తో విజయ్ దేవరకొండ చేస్తున్న హ్యూజ్ గ్లోబల్ ప్రాజెక్ట్ ఈ రోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఇంటర్నేషల్ టెక్నీషియన్స్ ఈ మూవీకి వర్క్ చేస్తుండటం విశేషం. వైరా బ్యానర్ నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ అనౌన్స్ మెంట్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ సినిమా మీద హై ఎక్స్ పెక్టేషన్స్ క్రియేట్ చేస్తోంది. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ శౌర్యువ్ సినిమాకు హౌస్ ఆఫ్ ది డ్రాగన్, ఫాల్ ఔట్ వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన అలెజాండ్రో మార్టినెజ్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గాడ్స్ ఆఫ్ ఈజిప్ట్, బ్యాట్ మ్యాన్ ఫరెవర్, స్నోపియర్సర్ చిత్రాల వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ ఎరిక్ దర్ట్ ఈ మూవీకి పనిచేస్తున్నారు.యానిమల్, ఓం శాంతి ఓం వంటి చిత్రాలకు పనిచేసిన సురేష్ సెల్వరాజన్ ఈ సినిమా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్నారు. పలు సూపర్ హిట్ చిత్రాల కంపోజర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇండియన్ సినిమాకు గ్లోబల్ స్థాయి క్రేజ్ తీసుకురావడంలో వారణాసి, రాకా చిత్రాల్లా విజయ్ శౌర్యువ్ మూవీ కూడా ప్రయత్నిస్తోంది.ఈ రోజు రిలీజ్ చేసిన వీడీ శౌర్యువ్ మూవీ పోస్టర్ లో విజయ్ దేవరకొండ చేతిలో నాలుగు పెట్ డాగ్స్ ను తీ వెనక ఏడుగురు వ్యక్తులు వివిధ రకాల ఆయుధాలు చేపట్టి రావడం ఆసక్తి కలిగిస్తోంది. 'ఇప్పుడు కనిపించే కోపమంతా ఒకప్పటి ప్రేమ' అంటూ పోస్టర్ పై రాసిన క్యాప్షన్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. మైథాలజికల్ యూనివర్స్ బ్యాక్ డ్రాప్ లో రూపొందనున్న ఈ సినిమా ఒక కొత్త ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.

## ఆ స్టార్ వేసుకుంటే బట్టలకే అందం వస్తుంది



సుమారు రెండు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రియా పాటిల్.. రణవీర్ సింగ్, రణబీర్ కపూర్, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలకు స్టైలింగ్ చేసినప్పటికీ, బిగ్‌బీతో తన ప్రయాణం కెరీర్‌లోనే అత్యంత గొప్ప మలుపు అని చెబుతున్నారు. అమితాబ్ బచ్చన్ వంటి గ్లోబల్ ఐకాన్‌తో పనిచేయడం ఒక అరుదైన గౌరవమని ప్రియా పాటిల్ అన్నారు. దశాబ్దాల కాలంగా పరిశ్రమలో ఉన్నప్పటికీ, ఆయనలో ఉన్న పని పట్ల నిబద్ధత, క్రమశిక్షణ నేటికీ అజేయంగా ఉన్నాయని ఆమె ప్రశంసించారు."ఆయన కేవలం ఒక లెజెండ్ మాత్రమే కాదు, ప్రతి విషయంలోనూ ఆయన పాటించే ఖచ్చితత్వం అద్భుతం. ముఖ్యంగా దుస్తుల విషయంలో ఆయన చూపే శ్రద్ధ, ఆ వృత్తి పట్ల ఆయన ఇచ్చే గౌరవం నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి" అని ఆమె ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయనలో మారని ఆ అభిరుచి తనను ఒక డిజైనర్‌గా మరింత ఆలోచనాత్మకంగా మార్చిందని ఆమె వివరించారు.ఆ మనిషే బట్టలకు అందం!సాధారణంగా మంచి బట్టలు వేసుకుంటే మనిషి అందంగా కనిపిస్తారని అంటారు. కానీ ప్రియా పాటిల్ మాత్రం అమితాబ్ విషయంలో దీనిని మరోలా చూస్తారు. "బట్టలు మనిషిని తయారు చేయవు; ఆ మనిషే బట్టలకు నిండుతనాన్ని, అందాన్ని తెస్తారు. బిగ్‌బీ విషయంలో ఇది అక్షరాల నిజం" అని ఆమె పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం, హుందాతనం ఆయన ధరించే ప్రతి దుస్తువును ఒక ట్రెండ్‌గా మారుస్తాయి. కేబీసీ వేదికపై ఆయన ధరించే విభిన్నమైన సూట్లు, స్టైలిష్ బంధ్‌గళాలు, క్లాసిక్ యాక్సెసరీలు దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులను ఆకర్షిస్తున్నాయి. ఆయన ఎనర్జీ లెవెల్స్ అన్-మ్యాచబుల్ అని, ఆయన ధరించే దేనికైనా తనదైన శైలిలో ప్రాణం పోస్తారని ప్రియా కొనియాడారు.డిజైనర్ ఆలోచనా ధోరణిఅమితాబ్ బచ్చన్ స్టైలింగ్ బాధ్యత తీసుకున్న తర్వాత ప్రియా తన డిజైన్ ఫిలాసఫీని కూడా మార్చుకున్నారు. ఆయన ప్రయాణంలో భాగం కావడం వల్ల ప్రతి సృష్టిలోనూ మరింత ఖచ్చితత్వం, స్థిరత్వం ఉండాలని ఆమె గ్రహించారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com